రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్
వార్త

క్రీడాల్లో రాణిస్తే ప్రపంచ స్థాయి గుర్తింపు

అయ్యవారిపల్లి సర్పంచి లక్ష్మీరమేష్

షాద్‌నగర్, ఫిబ్రవరి 19, (ప్రభాతవార్త) : ప్రస్తుత సమాజంలో యువకులు చదువుతో పాటు క్రీడాల్లో సహితం విశేషంగా రాణిస్తున్నారని, క్రీడాల్లో రాణిస్తే ప్రపంచ స్థాయి గుర్తింపు వస్తుందని, అయ్యవారిపల్లి సర్పంచి లక్ష్మీరమేష్ అన్నారు. ఆదివారం ఫరూఖ్‌నగర్ మండలం అయ్యవారిపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో సర్పంచి లక్ష్మీరమేష్ ఆధ్వర్యంలో వాలీబాల్ టోర్నమెంట్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచి లక్ష్మీ రమేష్ మాట్లాడుతూ... క్రీడాలు మానసికంగా, శారీరకంగా ఎంతో ధృడంగా ఉండటానికి దోహదపడుతాయని, క్రీడాల్లో రాణిస్తే మంచి గుర్తింపు లభిస్తుందని అన్నారు. క్రీడల్లో గెలుపు ఓటములు సహజంగా ఉంటాయని, ప్రతి క్రీడాకారుడు వాటిని సమానంగా తీసుకొని ఉన్నతంగా ఎదగడానికి ప్రయత్నించాలని అన్నారు.పి.నర్సింహులు, ఆర్.మాధవరెడ్డి, జి.మనోహర్‌రెడ్డి, జి.పురుషోత్తంరెడ్డి, పి.సుధాకర్‌రెడ్డి, కె.రవీందర్, కె.శంకర్, కె.సత్యం, పి.ప్రసాద్,, ఆర్.రాజశేఖర్, ఎం.చందు, ఆర్.రమేష్, వాలీబాల్ క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

ఎదులాబాద్ శివాలయంలో అన్నదానం

ఘట్‌కేసర్, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త: ఘట్‌కేసర్ మండలం ఎదులాబాద్ గ్రామంలోని శ్రీభ్రమరాంబమల్లికార్జునస్వామి దేవస్థానంలో ఆదివారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. మహాశివరాత్రి వేడుకల్లో భాగంగా ఆలయ ధర్మకర్త కంట్లం ప్రదీప్‌కుమార్ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం చేశారు. గ్రామస్తులు ఆలయంలో మల్లికార్జునస్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేయగా తర్థ ప్రసాదాల వితరణ గావించారు. భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయానికి వచ్చి అన్నప్రసాదాన్ని స్వీకరిం చినట్లు నిర్వహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ధర్మకర్తలు కంట్లం శంకరప్ప, శివకుమార్, శ్రీశైలం, చెన్నప్ప, నరేశ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

బిఆర్ఎస్ హయాంలోనే
గ్రామాలు అభివృద్ధి

ఐదేళ్లు ఎంపిగా కొండ విశ్వేశ్వర్‌రెడ్డి ఏం చేశారు
పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుతో జిల్లా సస్యశ్యామలం
బిఆర్ఎస్ నేత పట్లోళ్ళ కార్తీక్‌రెడ్డి హెచ్చరిక

చేవెళ్ళ, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త : సిఎం కెసిఆర్ అపరభగీరథుడని, తెలంగాణ ప్రభుత్వ హయాంలో రాష్ట్రం అభివృద్ధి పథంవైపు దుసుకువెళ్తుంటే ఆరోపణలు చేయడం ఎంతవరకు సమంజసమని చేవెళ్ల పార్లమెంట్ బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు పట్లోళ్ళ కార్తీక్‌రెడ్డి ప్రశ్నించారు. ఆదివారం చేవెళ్లలో విలేకరులతో మాట్లాడుతూ ఎన్నికలు సమీపిస్తుండటంతో మరోమారు మోసం చేసేందుకు సిఎం కెసిఆర్ ప్రణాళికలను చేస్తున్నారనడం, ఎన్నికల మాంత్రికుడిగా సిఎం కెసిఆర్ మళ్లీ ముందుకు వస్తున్నాడని చేవెళ్ల మాజీ ఎంపి కొండ విశ్వేశ్వర్‌రెడ్డి విమర్శించడం నిజంగా పిచ్చోడి చేతిలో రాయిలాగా ఉందన్నారు. అవగాహన లేక నోటికి ఎంత వస్తే అంతనడం కాంగ్రెస్, బిజెపి నాయకులకు అలవాటుగా మారిందని విమర్శించారు. ఐదు సంవత్సరాలుగా ఎంపిగా పనిచేసి జిల్లాకు ఎం చేశావు చెప్పాలన్నారు. సిఎం కెసిఆర్ పెట్టిన బిక్షతోనే చేవెళ్ల ఎంపిగా గెలిచావన్న సంగతి మరిచిపోయావా అంటూ గుర్తుచేశారు. పాలమూరు రంగారెడ్డితో జిల్లాలోని ప్రాంతాలన్ని సస్యశ్యామలం కానున్నాయన్నారు.తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధిని చూసి ఓర్వలేకనే అవగాహనలేక ఆరోప ణలు చేయడం సరికాదన్నారు. చేవెళ్ల పార్లమెంట్ పరిధిలో ఎం అభివృద్ధి చేశావో గుర్తుకైనా ఉందన్నారు. ఎంపిగా గెలిచి ప్రజల సమస్యలు గాలికి వదిలి బోట్‌లో షికారులు కోడుతూ కాలం గడిపి అభివద్ధే ధ్యేయంగా పనిచేస్తున్న సిఎంను విమర్శిస్తే సహించేదిలేదని హెచ్చరించారు. తెలంగాణ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఇంటింటికి నీరు అందించారన్నారు. యువతకు ఉపాధి కల్పించేందుకు జిల్లాలో పరిశ్రమలను మంజూరు చేసిన ఘనత సిఎం కెసిఆర్‌కే దక్కిందన్నారు. జిల్లాలోని మారుమూల గ్రామాలు అభివృద్ధి చెందుతున్నాయంటే ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలేనన్నారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుతో జిల్లాలోని ప్రాంతాలన్ని అభివృద్ధి చెందుతాయన్నారు. ప్రజలను తప్పుదోవ పట్టించడం సరికాదన్నారు.జిల్లాకు సాగునీరు తాగునీరు అందించగల సత్తా సిఎం కెసిఆర్‌కు మాత్రమే ఉందన్నారు. సిఎం కెసిఆర్‌ను విమర్శిస్తే మా త్రం సహించేదిలేదన్నారు. ఎంపిగా అధికారంలో ఉన్నప్పుడు మాత్రం అభివృద్ధిపై దృష్టి పెట్టకుండా కాలయాపన చేసి, అభివృద్ధి చేస్తున్న నాయకులపై బురద చల్లడం సరికాదన్నారు. అధికారంలో ఉన్నప్పుడు బాత్‌రూంలు కడిగి పోటోలకు ఫోజులుఇచ్చారు కదా? ఇప్పుడేమైందన్నారు. చిత్తశుద్ధి ఉంటే ఇప్పుడు కూడా కడగాలి కదా అన్నారు. సిఎం కెసిఆర్ హయాంలో రాష్ట్రం అభివృద్ధివైపు పయనిస్తుందన్నారు. జిల్లాకు తాగు నీరు తరువాత సాగునీరును అందించడం కోసం కృషి చేస్తున్న సిఎం కిసిఆర్ అపరభగీరథుడన్నారు.

మంత్రి మల్లారెడ్డిని కలిసి గ్రామ సమస్యలు వివరించిన కొర్రెముల పంచాయతి సభ్యులు

కొర్రెముల అభివృద్ధికి నిధులు కేటాయించాలి

ఘట్‌కేసర్ రూరల్, ఫిబ్రవరి 19, ప్రభాత వార్త: కొర్రెముల గ్రామాభివృద్ధికి నిధులు కేటాయించాలని కోరుతూ గ్రామ పంచాయతి సభ్యులు ఆదివారం రాష్ట్ర కార్మికశాఖ మంత్రి మల్లారెడ్డిని కలిసి విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రికి సభ్యులు మహాశివరాత్రి పర్వదీన శుభాకాంక్షలు తెలిపినట్లు పేర్కొన్నట్లు తెలిపారు. కొర్రెముల గ్రామంలో గత కొన్ని సంవత్సరాలుగా అవినీతి రాజ్యం ఏలుతుందని దీంతో గ్రామాభివృద్ధి కుంటుపడిందని గ్రామ సర్పంచ్‌పై సభ్యులు మంత్రి మల్లారెడ్డికి ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. సర్పంచ్ ఓంటెద్దు పోకడల కారణంగా పంచాయతీలో తీర్మానాలు చేసినా అమలు చేయడం లేదని తన ఇష్టానుసారంగా వ్యవహరించి గ్రామాభివృద్ధిని విస్మరించారని సభ్యులు పేర్కొన్నారు. సర్పంచ్ చేపట్టిన పలు అక్రమాలను మంత్రి దృష్టికి తెచ్చినట్లు తెలిపారు. గ్రామాభివృద్ధి కొరకు ప్రత్యేకంగా నిధులు కేటాయించి తమవంతు సహకారం అందించాలని కోరినట్లు తెలిపారు. గ్రామాభివృద్ధి కొరకు ఐక్యమత్యంతో ఉండి సర్పంచ్‌పై సమిష్టి పోరాటం కొనసాగిస్తామని మంత్రికి వివరించినట్లు సభ్యులు తెలిపారు. మంత్రిని కలిసిన వారిలో వార్డు సభ్యులు ఎరుకల దుర్గారాజు గౌడ్, దయ్యాల ఆంజనేయులు, గుమ్మడవెల్లి బాస్కర్, పర్నాటి బాబు, జువ్వ స్వామి, బీఆర్ఎస్ నాయకులు కోళ్ల యాదగిరి, కట్ట నగేశ్ గౌడ్, మాటూరి రవికుమార్, గొబ్బిరి మన్యం తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే సాయన్న మృతి తీరనిలోటు

- షాద్‌నగర్ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్

షాద్‌నగర్, ఫిబ్రవరి 19, (ప్రభాతవార్త) : సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఎమ్మెల్యే సాయన్న ఆకస్మికంగా మృతి చెందడం చాలా బాధకరమైన విషయమని షాద్‌నగర్ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న సాయన్న చికిత్స పొందుతూ మృతి చెందడం జీర్ణించుకోలేకపోతున్నామని, తోటి ఎమ్మెల్యేను అర్థంతరంగా కోల్పోవడం చాలా బాధగా ఉందని, నిరంతరం ప్రజల శ్రేయస్సు కోసం పాటుపడే వ్యక్తిని కోల్పోవడం పట్ల ఆయన విచారం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే సాయన్న కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నట్లు ఆయన మీడియాకు వివరించారు.

కీసరగుట్టలో కొనసాగుతున్న
మహాశిరాత్రి బ్రహ్మోత్సవాలు

కీసర,ఫిబ్రవరి19,ప్రభాతవార్తః

కీసరగుట్ట శ్రీభవానీ రామలింగేశ్వరస్వామి మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో నాలుగవ రోజైన ఆదివారం స్వామికి ఆలయ చైర్మన్ తటాకం రమేష్‌శర్మ,వేద పండితులు రుద్రస్వాహకార హోమం ఘనంగా నిర్వహించారు. స్వామివారికి మహన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, కళ్యాణమండపంలో సామూహిక అభిషేకాలు, ప్రదోషకాల పూజ, నీరాజన,మంత్ర పుష్పం తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. గ్రామీణ ప్రాంత ప్రజలు కుటుంబ సభ్యులతో కలిసి కీసరగుట్టకు చేరుకుని స్వామివారిని దర్శించుకున్నారు.అంగడిలో భక్తులు వివిద రకాల వస్తువులను కొనుగోలు చేశారు.జిల్లా శానిటేషన్ అధికారులు ఆలయ పరిసర ప్రాంతాలను ఎప్పటికప్పుడు శుభ్రం చేస్తూ పరిశుభ్రంగా ఉంచారు.కీసరగుట్ట పరిసర ప్రాంతం అంతా భక్తులతో కిటకిటలాడింది. మున్నూరుకాపు,వంశీరాజ్ సంఘం, ఆర్యవైశ్య సంఘం,రెడ్డి సంఘం ఆద్వర్యంలో భక్తులకు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈఓ సుధాకర్‌రెడ్డి, ట్రస్టుబోర్డు సభ్యులు రాయిల శ్రావణ్‌కుమార్‌గుప్తా, రామిడి మల్లారెడ్డి,దుర్గం సాయినాథ్‌గౌడ్,మిట్టపల్లి అంజయ్యగౌడ్, సీలసాగరం భాగ్యలక్ష్మీ,వంగేటి బుచ్చిరెడ్డి,గుర్రం క్రిష్ణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కీసరగుట్టలో నేటి పూజా కార్యక్రమాలు

మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఐదవ రోజైన సోమవారం మహన్యాస పూర్వక రుద్రాభిషేకం,సామూహిక అభిషేకము (కళ్యాణ మండపంలో),తైలాభిషేకం,అన్నాభిషేకం,ప్రదోషకాల పూజ, నీరాజన, మంత్రపుష్పం,వసంతోత్సవం,పుష్పయాగము తదితర పూజా కార్యక్రమాలు జరుగనున్నాయి.

యాగశాలలో హోమం చేస్తున్న వేద పండితులు

శివలింగానికి అభిషేకం చేస్తున్న భక్తులు

పూజలు చేస్తున్న భక్తులు

ఘనంగా చత్రపతి శివాజీ జయంతోత్సవాలు

తాండూరులో భారీ శోభయాత్ర.. ఉత్సవాల్లో పాల్గొన్న ప్రముఖులు

శోభయాత్రలో పాల్గొన్న ప్రముఖులు, నేతలు

తాండూరు, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త: హిందూ ఆదర్శప్రాయుడు చత్రపతి శివాజీ జయంతోత్సవాలు తాండూరులో ఘనంగా నిర్వహించారు. ఉత్సవాల్లో వివిద రాజకీయ పార్టీల నేతలు, పట్టణ ప్రముఖులు, వివిద సంఘాల నేతలు పాల్గొని శివాజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఉత్సవాల్లో భాగంగా పట్టణంలో భారీ శోభయాత్ర నిర్వహించారు. ఈ ఉత్సవాలలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజుగౌడ్, మున్సిపల్ చైర్‌పర్సన్ తాటికొండ స్వప్న, వైస్ చైర్‌పర్సన్ పట్లోళ్ల దీపా, తాండూరు మండల జెడ్పిటిసీ గౌడి మంజుల, హిందూ ఉత్సవ సమితి ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల నర్సింలు, భజరంగదళ్ నాయకులు రజనీ, బిజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి యు.రమేష్‌కుమార్, నాయకులు పూజారీ పాండు, బంటారం భద్రేశ్వర్, మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు సాహు శ్రీలత, మాజీ మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ పట్లోళ్ల రత్నమాల, వివిద సంఘాల ప్రతినిధులు, మున్సిపల్ కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు. ముందుగా పట్టణంలోని కాళికాదేవి ఆలయంలో ప్రముఖులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఛత్రపతి శివాజీ మహారాజ్ భారీ విగ్రహంతో శోభయాత్ర ప్రారంభించారు. కాళికాదేవి ఆలయం నుంచి ఇందిరాచౌక్ మీదుగా శివాజీచౌక్ వరకు భారీ శోభయాత్రను నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పలువురు మాట్లాడుతూ.. హిందూ సమాజానికి ఆదర్శప్రాయుడు చత్రపతి శివాజీ అని, పరమత సహనం, స్త్రీలు, తల్లిపై ప్రేమ సందేశాన్ని జగతికి చాటిన మరాఠా యోదుడని కొనియాడారు. ఎదురోచ్చిన సమస్యలను సంకల్ప ధీక్షతో ఎదురించి సాధించాలని సందేశమిచ్చిన మహోన్నత వ్యక్తిగా అభివిర్ణించారు. అదేవిదంగా ఛత్రపతి శివాజీ ఆశయాలకు అనుగుణంగా, ఆయన స్ఫూర్తితో మన హిందుత్వాన్ని కాపాడుకోవాల్సిన భాద్యత ప్రతి పౌరునిపై ఉందని పేర్కొన్నారు. మరోవైపు శోభయాత్రను ప్రశాంతంగా నిర్వహించేలా పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. జిల్లా ఎస్పీ కోటిరెడ్డి ఆదేశాల మేరకు డీటీసీ అదనపు ఎస్పీ మురళీధర్, తాండూరు, పరిగి డిఎస్పీలు శేఖర్‌గౌడ్, కరుణాసాగర్‌ల పర్యవేక్షణలో సుమారు 260మంది పోలీసు అధికారులు, సిబ్బంది బందోబస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హిందూ ఉత్సవ కేంద్ర సమితి, భజరంగ్‌దళ్, విశ్వహిందూ పరిషత్, జనచైతన్య యువజన సంఘం, శివాజీ యువజన సంఘం ప్రతినిధులు, వివిద పార్టీల నేతలు, వివిద సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పిస్తున్న ఎమ్మెల్యే ఆనంద్

వైభవంగా శివపార్వతుల కళ్యాణం

పట్టు వస్త్రాలు సమర్పించిన ఎమ్మెల్యే ఆనంద్

వికారాబాద్, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త: మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని వికారాబాద్ మండల పుల్సుమామిడి గ్రామ్ర పరిధిలోని పరమేశ్వర గుట్ట ఆలయం వద్ద ఆదివారం పార్వతీ పరమేశ్వరుల కల్యాణం ఎంతో శోభాయమానంగా జరిగింది. ఈ కల్యాణాన్ని వీక్షించేందుకు చుట్టూర ప్రాంతాల ప్రజలు అధిక సంఖ్యలో తరలివచ్చారు. ముందుగా పార్వతీ పరమేశ్వరులను రథంపై ఊరుగించారు. ఈ ఊరేగింపులో భక్తులు రథాన్ని లాగేందుకు పోటీపడ్డారు. స్వామివారి రథం లాగితే సకల పాపాలు పోతాయని, అన్ని శుభాలే జరుగుతాయని భక్తుల విశ్వాసం, అందుకే రథాన్ని లాగేందుకు భక్తులు పోటీపడ్డారు. పార్వతీ పరమేశ్వరుల కల్యాణాన్ని పురస్కరించుకుని వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ పట్టు వస్త్రాలు సమర్పించారు. భక్తులు గంటల తరబడి వేచి ఉండి పార్వతీ పరమేశ్వరుల కల్యాణం వీక్షించారు. అనంతరం స్వామివారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు తీసుకున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ఆలయ నిర్వాహకులు తగు ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ ఎంపీపీ చంద్రకళ, నాయకులు కమాల్‌రెడ్డి, అనంత్‌రెడ్డి, పురుషోత్తమ్‌రెడ్డి, నవీన్‌కుమార్, సుభాన్‌రెడ్డి, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆమనగల్లులో..

ఆమనగల్లు, ఫిబ్రవరి19, ప్రభాతవార్త: మహాశివరాత్రి పర్వదిన వేడుకలు ఆమనగల్లు పురాతన శివాలయంలో అంగరంగ వైభవంగా జరిగాయి. ఉదయం నుండి అర్ధరాత్రి వరకు ఆలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలు కనుల పండువగా జరిగాయి. వేడుకలలో భాగంగా రాత్రి శివపార్వతుల కళ్యాణం కన్నుల పండువగా జరిగింది. వేదపండితుల మంత్రోచ్చరణల మధ్య సంప్రదాయపద్దతిలో ఆలయ పూజారులు చెరుకు శివ, చెరుకు అక్షయ్‌ల ఆధ్వర్యంలో కళ్యాణ వేడుకలు జరిగాయి. కల్యాణ మహోత్సవాన్ని తిలకించేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయానికి తరలివచ్చారు. వేదమంత్రాలు, భాజా భజంత్రీల మధ్య శివపార్వతుల ఘట్టాన్ని నిర్వహించగా భక్తులు భక్తి పారవశ్యంలో మునిగి తేలారు. అనంతరం మధ్యరాత్రి శివలింగానికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించి మహా శివరాత్రి వేడుకలను ఘనంగా ముగించారు. కళ్యాణ ఘట్టాన్ని హరిణిసురేష్ దంపతులు, సామల క్రాంతిదంపతులు, సామల కృష్ణయ్య రాధిక, గాజుల తేజ దంపతులు నిర్వహించారు. కాగా కల్యాణోత్సవాన్ని మున్సిపాలిటీ చైర్మన్ రాంపాల్‌నాయక్, పాపిశెట్టి రాము, కండె సుమన్, కండెసాయి, కండె లింగయ్య, సామల కృష్ణయ్య, అవ్వారి శివలింగం, ఎంగలి శ్రీధర్, ఎంగలి యాదగిరి, మస్న గిరి, చెరుకు రవి, గుర్రం కేశవులు, నాగిళ్ల జగన్, జంగం మహేశ్, సిరందాసు జగధీశ్వర్, గాజుల తిరుపతయ్య లు హాజరైనారు. కాగా ఆలయానికి విచ్చేసిన భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. అర్ధరాత్రి జరిగిన అభిషేక పూజలలో పున్న రామకృష్ణ, పున్న వెంకటేశ్ ఇందిర దంపతులు నిర్వహించారు. కార్యక్రమంలో కోట్ల వెంకటేశ్, మాజీ ఉపసర్పంచ్ కండె కళావతి, దొంతు శ్రీను, బావండ్ల తిరుపతయ్య, జెల్ల శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

పురాతన శివాలయంలో పూజలలో పాల్గొన్న చైర్మన్ రాంపాల్‌నాయక్

పార్వతీ పరమేశ్వరుల కల్యాణానికి తరలివచ్చిన భక్తులు

చౌడపూర్‌లో..

చౌడపూర్ ఫిబ్రవరి19,ప్రభాతవార్త : శివరాత్రి పర్వదినం సందర్భంగా మండల పరిధిలోని మందిపాల్ గ్రామం ఓంకారేశ్వర స్వామి దేవాలయంలో ప్రతి సంవత్సరం అట్టహాసంగా నిర్వహించే పార్వతీ పరమేశ్వరుల కళ్యాణం శివరాత్రి ఉత్సవాల్లో భాగంగా అతిథిగా డిసిసిబి చైర్మన్ మనోహర్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ.... ఓంకారేశ్వర స్వామి ఆలయంలో శనివారం రాత్రి అభిషేకం ఎదురుకోలు కార్యక్రమంలో పాల్గొనడం ఆనందంగా ఉందన్నారు. అత్యంత వైభవంగా కార్యక్రమాలను నిర్వహించిన నిర్వాహకులను ప్రశంసించారు.ఉపవాస దీక్షలు చేపట్టి,భక్తిశ్రద్ధలతో దర్వించుకుని శివపార్వతుల కల్యాణంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి పరమశివుని ఆశీస్సులు ఉండాలని ఎల్లప్పుడూ దైవచింతనతో మనసును ప్రశాంతత పొందాలని భక్తులకు తెలిపారు.ఉత్సవాలు ఘనంగా నిర్వహించడంలో ప్రముఖ పాత్ర పోషించిన మఠం రాజశేఖర్ కోకటం శివశంకర్‌లను అభినందించారు.వీరభద్ర వేషదారణలో ఉన్న కర్ణాటక రాష్ట్రం వీరశైవుల విన్యాసాలు అద్భుతంగా ఉన్నాయన్నారు. ఉత్సవాల్లో జడ్పిటిసి రాందాస్,పిఎసిఎస్ వైస్ చైర్మన్ నాగరాజ్, సర్పంచ్ ప్రమీల చంద్రశేఖర్,ఎంపిటిసి శంకర్,చౌడాపూర్ సర్పంచ్ రంగారెడ్డి,శివకుమార్, రాజశేఖర్, శివుడు, శంభులింగం, ఆనంద్, పుల్లప్ప,ప్రదీప్,శ్రీనివాస్‌రెడ్డి, చంద్రకాంత్, కృష్ణ,పెద్ద ఎత్తున మహిళలు యువకులు,భక్తులు పాల్గొన్నారు.

మందిపాల్ గ్రామంలో పార్వతి పరమేశ్వరుల కల్యాణం

ఘనంగా బీజేపీ ఆయుష్మాన్ భారత్ సభ్యత్వ నమోదు

కొత్తూర్, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త : కొత్తూర్ పురపాలక పరిధిలోని కుమ్మరిగూడలో ఆదివారం బీజేపీ నాయకుడు ఎర్రవల్లి నాగరాజుచారి ఆధ్వర్యంలో అర్హులైన ప్రజలకు ప్రధానమంత్రి జాతీయ జన ఆరోగ్య రక్షణ యోజన పథకంలో భాగంగా లబ్ధి పొందేందుకు ఆయుష్మాన్ భారత్ పథకంలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు. ఇందులో భాగంగా ప్రజలు తమ సభ్యత్వాన్ని నమోదు చేసుకున్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.... ప్రధానమంత్రి ఆయుష్మాన్ భారత్ నేషనల్ హెల్త్ ప్రొటెక్షన్ స్కీం అనేది భారత ప్రభుత్వం యొక్క జాతీయ ప్రజారోగ్య బీమా నిధి అని ఈ పథకం దేశంలోని తక్కువ ఆదాయాన్ని సంపాదించే పేద ప్రజలకు ఆరోగ్య బీమా కవరేజీకి ఉచిత ప్రాధాన్యతను అందిస్తుందని, దేశంలో దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న దాదాపు 50శాతం మంది ప్రజలు ఈ పథకానికి అర్హులని అన్నారు. ఈపథకాన్ని ఉపయోగించుకునే వ్యక్తులు వారి వారి కుటుంబ వైద్యుడి నుండి వారి స్వంత ప్రాథమిక సంరక్షణ సేవలను పొందుతున్నారని,ఎవరికైనా అదనపు సంరక్షన అవసరమైనప్పుడు పీఎం-జెఏవై నిపుణుల చికిత్స అవసరమైన వారికి ఉచిత ద్వితీయ ఆరోగ్య సంరక్షణను , ఆసుపత్రిలో చేరాల్సిన వారికి తృతీయ ఆరోగ్య సంరక్షణను అందిస్తుందన్నారు. భారతదేశంలోని ఇతర రాష్ట్రాలల్లో ఈ పథకాన్ని 2018లోనే అమలులోకి తెచ్చారని, దాంతో దేశంలోని ఎంతో మంది పేద ప్రజలు ఈ పథకం ద్వారా లబ్దిపొందాలని,తెలంగాణ రాష్ట్రంలోనే బీఆర్ఎస్ నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వ అలసత్వ వైఖరి వల్ల ఆలస్యంగా వచ్చిందన్నారు. కేంద్ర ప్రభుత్వం కుల,మత బేదాలు లేకుండా నేరుగా పేదల కోసం ఈ పథకాన్ని ప్రవేశపెట్టిందన్నారు. దీంతో పాటు సుకన్య సమృద్ధి యోజన, ఫసల్ బీమా,సురక్ష బీమా లాంటి అనేక పథకాలను నేరుగా లబ్దిదారులకు మోడీ సారథ్యంలోని కేంద్ర బీజేపీ ప్రభుత్వం అందిస్తుందన్నారు. అందువల్ల మన రాష్ట్ర ప్రజలందరూ ఇప్పటికైన తక్షణమే స్పందించి ఆయుష్మాన్ భారత్ పథకంలో తమతో పాటు తమ కుటుంబ సభ్యులందరి పేర్లను నమోదు చేసుకుని లబ్దిపొందాలన్నారు.బీజేపీ పార్టీ మహబూబ్‌నగర్ పార్లమెంట్ కో ఇంచార్జీ నరసింహాగౌడ్, శేఖర్‌గౌడ్, శ్రీశైలంగౌడ్, సతీష్, ప్రదీప్‌కుమార్, బీజేపీ నాయకులు తదితరులు ఉన్నారు.

పెద్ద ఉమ్మెంతాల్‌లో ఘనంగా శివపార్వతుల కళ్యాణం

పూడూరు, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త ; పూడూరు మండలం పరిధిలోని పెద్ద ఉమ్మెంతాల్ గ్రామ శ్రీసిద్ధేశ్వరాలయంలో ఆదివారం శివపార్వతుల కళ్యాణం ఘనంగా జరిగింది. మహాశివరాత్రి సందర్భంగా మూడు రోజుల పాటు జరిగిన కార్యక్రమాల్లో భాగంగా చివరిరోజు వేధపండితుల మంత్రోత్సరణల మధ్య పార్వతీ పరమేశ్వరుల కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. స్వామివారి కళ్యాణాన్ని తిలకించేందుకు గ్రామంలోని భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. శుక్రవారం రోజు రుద్రాభిషేకం, ధ్వజారోహణము, కళష స్థాపన కార్యక్రమాలు జరుగగా, శనివారం నిరంతర రుద్రాభిషేకములు, లింగోద్భవ కాలములో ఏకాదశ రుద్రాభిషేకం కార్యక్రమాలు జరిగాయి. మూడవరోజు కళ్యాణం అనంతరం స్వామివారి ఊరేగింపు కార్యక్రమాలను నిర్వహించారు. ఉదయం భక్తులు ఆలయంలోని శివలింగానికి రుద్రాభిషేకం చేశారు. మూడు రోజులపాటు గ్రామానికి చెందిన భజన మండలీలు పాల్గొని శ్రీరాకంచెర్ల వెంకట దాసులవారి సంకీర్తనలు ఆలాపించారు. దీంతో గ్రామం అంతా శివనామ స్మరణతో మార్మోగింది. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించగా, ఆలయ పూజారులు తీర్థప్రసాదాలను అందజేశారు.

దామగుండం రామలింగేశ్వరాలయాన్ని దర్శించుకున్న హైకోర్టు జడ్జి మాధవీదేవి దంపతులు

పూడూరు, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త ; మహా శివరాత్రి (పండగ)పర్వదినాన్ని పురస్కరించుకొని ఆదివారం పూడూరు మండల కేంద్రం సమీపంలోని శ్రీ దామగుండం రామలింగేశ్వరాలయాన్ని తెలంగాణ హైకోర్టు జడ్జి మాధవీదేవి దంపతులు సందర్శించి ప్రత్యేకపూజలు నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఆలయా నికి రోడ్డు వేయించేందుకు కృషిచేస్తామన్నారు. ఈ సందర్భంగా జిల్లా బిజెపి ఉపాధ్యక్షుడు మల్లేశం, బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ హరీశ్వరెడ్డి, పాండు నర్సింలు, రాజులు జడ్జి దంపతులను శాలువాలతో సన్మానించగా, ఆలయ పూజారులు తీర్థ ప్రసాదాలు అందజేశారు. అదే విధంగా మండలంలోని కంకల్ గ్రామంలో వీరబద్రేశ్వరాలమంలో బ్రహ్మోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఈ సందర్భంగా వివిధ గ్రామాలకు చెందిన భక్తులు భారీ ఎత్తున పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. వివిధ గ్రామాల్లో వెలసిన శివాలయాలు శివనామ స్మరణలో మార్మోగాయి. కడ్మూరు, అంగడి చిట్టంపల్లి, చెన్‌గోముల్, సోమన్‌గుర్తి, మంచన్‌పల్లి, ఎన్కెపల్లి తదితర గ్రామాల్లోని శివాలయాల్లో ఉదయం భక్తుల రద్దీ కనిపించింది.

ఘనంగా ఛత్రపతి శివాజీ జయంతి

జిల్లెడు చౌదరిగూడ, ఫిబ్రవరి 19,(ప్రభాతవార్త): జిల్లెడు చౌదరిగూడ మండల కేంద్రంతో పాటు మండలంలోని పెద్ద ఎల్కిచర్ల గ్రామంలో ఛత్రపతి శివాజి జయంతి కార్యక్రమాలను ఘనంగ జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఛత్రపతి శివాజి చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. యువత శివాజి మార్గంలో నడవాలని పలువురు సూచించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు బోయ కుర్మయ్య, కోనెరు శ్రీనివాస్, చిన్నయ్య, ప్రభు, సాయి, నరేందర్, రవితేజ, కుమార్, రామ్ లక్ష్మన్, అంజి, రాజు. సుధాకర్‌రెడ్డి, సత్యం, నరేష్, అరవింద్‌రెడ్డి, నర్సింహులు, శ్రీనుయాదవ్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

సోమలింగేశ్వరస్వామి దేవాలయంలో శకటోత్సవం

జిల్లెడు చౌదరిగూడ, ఫిబ్రవరి 19,(ప్రభాతవార్త): మహాశివరాత్రి పర్వదినాన్ని పురష్కరించుకుని జిల్లెడు చౌదరిగూడ మండలంలోని రావిర్యాల గ్రామంలోని శ్రీ సోమలింగేశ్వరస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఉదయం స్వామివారికి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. సాయంత్రం శకటోత్సవ కార్యక్రమాలు నిర్వహించారు. దేవాలయం చుట్టు ఎడ్లబండ్లు, వాహనాలతో ప్రదక్షణలు చేశారు. గ్రామస్తులందరు సుఖసంతోషాలతో ఉండాలని స్వామివారిని గ్రామ పెద్దలు కోరారు. అంతకుముందు అన్న దాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు తదితర్లు పాల్గొన్నారు.

శివాజీ మహారాజ్ వీరత్వం ఆదర్శనీయం

మున్సిపల్ ఎన్ఎఫ్‌సీనగర్ చౌరస్తాలో శివాజీకి నివాళులు అర్పిస్తున్న బిజెపి నాయకులు

ఘట్‌కేసర్, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త: మరాఠా సామ్రాజ్యాన్ని స్థాపించి మొగల్ రాజులను ఎదిరించిన చత్రపతి శివాజీ వీరత్వం ఆదర్శనీయమని బిజెపి గిరిజనమోర్చ జాతీయ కార్యవర్గసభ్యులు నానావత్ బిక్కునాయక్ అన్నారు. ఘట్‌కేసర్ మున్సిపల్ ఎన్ఎఫ్‌సీనగర్ చౌరస్తాలో ఆదివారం శివాజీ విగ్రహ ఏర్పాటు కమిటీ ఆధ్వర్యంలో చత్రపతి శివాజీ మహారాజ్ 393వ జయంతిని నిర్వహించారు. ఈసందర్భంగా శివాజీ చిత్రపటానికి పూలమాళ వేసి కొబ్బరికాయ కొట్టి నివాళులు అర్పించారు. వీరశివాజీ 27 ఏళ్ల పాటు యుద్ధాలలో గడిపి హిందూ రాజులకు ఆదర్శంగా నిలిచి సువిశాల మరాఠా సామ్రాజ్యాన్ని నెలకొల్పారని పేర్కొన్నారు. ఇక్కడ శివాజీ విగ్రహం ఏర్పాటుకు నాయకులు అందరూ సహకరించాలని కోరారు. ఈకార్యక్రమంలో బిజెపి మున్సిపల్ అధ్యక్షులు విప్పర్ల హనుమాన్, ఎన్‌బిఎఫ్‌సీ సభ్యులు కొమ్మిడి మహిపాల్‌రెడ్డి, మున్సిపల్ పార్టీ ప్రధానకార్యదర్శులు గుండ్ల రామతీర్థ, బొక్క రవీందర్‌రెడ్డి, నాయకులు పడిగెం వీరేశం, గడిల శశికాంత్‌రెడ్డి, పంజాల చంద్రయ్యగౌడ్, బద్దం వెంకట్‌రెడ్డి, గడ్డం వేణు, విష్ణులతో పాటు శివాజీ, వివేకానంద విగ్రహ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

మల్లికార్జునస్వామికి పూజలు భక్తితో అగ్నిగుండాలు

ఘట్‌కేసర్, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త: ఘట్‌కేసర్ మండలం ఎదులాబాద్‌లోని శ్రీభ్రమరాంబమల్లికార్జునస్వామికి భక్తులు ఘనంగా పూజలు చేశారు. మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా ఆలయంలో అర్చనలు, అభిషేకాలు, రుద్రాభిషేకం, హోమం తదితర పూజలను భక్తి శ్రద్ధలతో జరిపారు. ఘట్‌కేసర్ ఎంపిపి ఏనుగు సుదర్శన్‌రెడ్డి ఆదివారం ఉదయం ఆలయంలో స్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించగా ధర్మకర్తలు ఆయనను సన్మానించారు. అనంతరం ఎంపిపితో పాటు భక్తులు ఓంనమశివాయ అంటూ అగ్గిగుండాల ప్రవేశం చేశారు. భక్తులు శివపంచాక్షరినామంతో నిప్పులపై నడుచుకుంటూ ముందుకు సాగారు. పురాతనమైన మల్లికార్జునస్వామి ఆలయం అభివృద్ధికి దాతలు ముందుకు రావాలన్నారు. ఆలయంలో స్వామిని దరిశించుకొని అగ్గిగుండాల ప్రవేశం చేస్తే కోరిన కోర్కెలు నెరవేరుతాయని ఎంపిపి పేర్కొన్నారు. ఆలయ ధర్మకర్తలు కంట్లం శంకరప్ప, శ్రీశైలం, శివకుమార్, చెన్నప్ప, నరేశ్‌కుమార్, ప్రదీప్‌కుమార్, ఓంప్రకాష్, మాజీ సర్పంచ్ వేముల సంజీవగౌడ్, నాయకులు గూడెం అంజనేయులు, గడీల సంజీవరెడ్డి, మల్లేశ్, రాజేశ్ తదితరులు పాల్గొన్నారు.

ఎదులాబాద్‌లో మల్లికార్జునస్వామిని దర్శించుకొని అగ్గిగుండాల ప్రవేశం చేస్తున్న ఎంపిపి సుదర్శన్‌రెడ్డి

అంబేద్కర్ విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న బౌద్ధసంఘం నాయకులు, పీబీఐ సభ్యులు

అంబేద్కర్‌కు పూలమాల..శివాజీకి నివాళులు

ఘట్‌కేసర్, ఫి బ్రవరి 19, ప్రభాతవార్త: ఘట్‌కేసర్‌లో ఆదివారం ప్రబుద్ధభారత్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో అంబేద్కర్ ఆలోచనా విధానాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లడానికి 97వ వారం నిత్యపూలమాళ కార్యక్రమం నిర్వహించారు. మేడ్చల్ జిల్లా పీబీఐ సమన్వయకర్త ఎం.అరుణ్‌కుమార్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో భారత బౌద్ధసమాజం అధ్యక్షులు సురేశ్‌గైక్వాడ్, ప్రధానకార్యదర్శి దీపక్‌గైక్వాడ్‌లు విచ్చేసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాళలు వేసి నివాళులు అరిపించారు. భారతదేశంలో సబండ వర్గాల హక్కుల కోసం పోరాటం చేసి ఓటు హక్కు సాధించి సామన్య ప్రజలకు అందించిన గొప్ప నేత అంబేద్కర్ అని, బహుజన రాజ్యాధికారంతోనే ఆయన ఆశయాలను సాధ్యం చేయవచ్చని వారు కొనియాడారు. మరాఠా చక్రవర్తి చత్రపతి శివాజీ మహారాజ్ 393వ జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాళ వేసి నివాళులు అర్పించారు. మనువాదాన్ని మంటపెట్టి, భ్రమణిజన్ని బద్దలు కొట్టి బహుజన రాజ్యాన్ని స్థాపించిన బహుజనుల చక్రవర్తి శివాజీ అని వారు కొనియాడారు. 1927 డిసెంబర్ 25న శివాజీకి మహారాజుగా అంగకరించని మనుధర్మశాస్త్రాన్ని మంటల్లో కాల్చి స్వేచ్ఛను కల్పించిన అంబేద్కర్ అందరికి సమాన హక్కులను కల్పించారని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో కరెన్సీ పోటోపై అంబేద్కర్ అంబేద్కర్ పోటో సాధనసమితి అధ్యక్షులు జెరిపోతుల పరశురాం, అంబేద్కర్ సంఘం అధ్యక్షులు మేకల దాసు, బండారి రాందాసు, ప్రధానకార్యదర్శి ఇరిటం శ్రీనివాస్, నాయకులు రాజేశ్‌కుమార్, నర్సింహ్మ, ఆనంద్‌బావే, విజయ్‌గైక్వాడ్, మధుకర్, విలాస్, గణేశ్, నవీన్‌కుమార్, నారాయణ, వెంకటేశ్వర్లు, అనిల్‌కుమార్, చందు, అంజయ్య, గణేశ్‌గౌడ్, మల్లేశ్, విష్ణు, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా చత్రపతి శివాజీ జయంతి ర్యాలీ

మండలం తేనుగూడెంలో ర్యాలీని ప్రారంభిస్తున్న ఎంపిపి సుదర్శన్‌రెడ్డి

ఘట్‌కేసర్, ఫి బ్రవరి 19, ప్రభాతవార్త: ఘట్‌కేసర్ మండలంలో ఆదివారం చత్రపతి శివాజీ జయంతి ర్యాలీ ఘనంగా నిర్వహించారు. వెంకటాపూర్ అనుబంధ గ్రామం తేనుగూడెం పాఠశాల ఆవరణలో ఘట్‌కేసర్ ఎంపిపి ఏనుగు సుదర్శన్‌రెడ్డి ర్యాలీని ప్రారంభించారు. కార్యకర్తలు కాశాయం దుస్తులు ధరించి, జెండాలు ప్రదర్శిస్తూ జీపుపై నినాదాలు చేస్తూ శివాజీ ప్లెకీని ఊరేగించారు. ఎంపిపి సుదర్శన్‌రెడ్డి శివాజీ చిత్రపటానికి పూలమాళ వేసి గుమ్మడి, కొబ్బరికాయలు కొట్టి ర్యాలీని ప్రారంభించారు. తేనుగూడెం నుంచి ప్రారంభమైన శివాజీ జయంతి ర్యాలీ వెంకటాపూర్, జోడిమెట్ల చౌరస్తా వరకు కొనసాగింది. పలువురు నాయకులు, శివాజీ ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

అన్ని దానాల్లో అన్నదానం గొప్పది

ఆలయంలో అన్నదానం చేస్తున్న నాయకులు

మాడ్గుల, ఫిబ్రవరి19, ప్రభాతవార్త: అన్ని దానాలల్లో అన్నదానం ఎంతో గోప్పదని సర్పంచ్ ఏర్పుల జంగయ్య అన్నారు. ఆదివారం మండలంలోని ఆర్కపల్లి కాశీవిశ్వేశ్వరవీరంజనేయ ఆలయంలో శివపార్వతుల కళ్యాణ అనంతరం రాష్ట్ర పంచాయితీ చాంబర్ కార్యదర్శి, కల్వకుర్తి అభివృద్ధి సాధన సమితి అధ్యక్షులు, సుద్దపల్లి సర్పంచ యాచారం వెంకటేశ్వర్లుగౌడ్ ఏర్పటు చేశారు. ఆలయ కమిటీ సభ్యులు సర్పంచ్ ఏర్పుల జంగయ్య, ఎంపిటిసి కల్లు జ్యోతిరాజ శేకర్‌రెడ్డి, ఆకుతోట నర్సిహ్మగుప్త, పండ్రపగడ రవీందర్‌రావ్, సింగిల్‌విండో డైరెక్టర్ కల్లు రాజవర్ధన్‌రెడ్డి, దండుశ్రీనివాస్‌గౌడ్, సిర్సవాడ శ్రీనివాస్‌ప్రజాపతి, ఆకుతోట జగన్‌మోహన్‌గుప్త, దండు తిర్పటయ్యగౌడ్, అలంపల్లి వెంకటేశ్వర్లుగుప్త, ఆలంపల్లి రమేష్‌గుప్త, మాడ్గుల ఎంపిటీసి సభ్యులు కొత్తపాండుగౌడ్, బ్రాహ్మణపల్లి సర్పంచ్ పులికంటీ లక్ష్మయ్య, గోరటి నర్సింహ్మ, పెద్దజంగయ్యగుప్త, పండ్రపగడ వెంకట్‌రావు, సిర్సవాడ చంద్రశేకర్ ప్రజాపతి, తోలు తిర్పతయ్య, యాదయ్య, విగ్రహాల ధైవదీనం, లకుమారపు వెంకటయ్యగుప్త, జంగయ్యగుప్త, ఆకుతోట శ్రీనివా స్‌గుప్త యాచారం కాటమయ్యగౌడ్ శివలింగం, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే సాయన్న మృతి బాధాకరం

శామీర్‌పేట, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త

కంటోన్మెంట్ ఎమ్మెల్యే సాయన్న మృతిచెందటం బాధాకరమని కెసిఆర్ సేవాదళం రాష్ట్ర కార్యదర్శి, జిల్లా బిఆర్ఎస్ నాయకులు ఎండి అప్జల్‌ఖాన్ పేర్కొన్నారు. ఎమ్మెల్యే సాయన్న మృతిపట్ల ప్రగాఢ సంతాపంను వ్యక్తం చేశారు. కంటోన్మెంట్ నుంచి పలు దఫాలుగ ఎమ్మెల్యేగా గెలుపొంది ప్రజల్లో నిలిచారని ఆయన అన్నారు. గతంలో టిడిపి హయాంలో, టిఆర్ఎస్ హయాంలోనూ ఎమ్మెల్యేగా పనిచేస్తూ ప్రజల్లో మంచి గుర్తింపు పొందారని అన్నారు. ఎమ్మెల్యే సాయన్న మృతి పార్టికి తీరని లోటు అని అన్నారు. సాయన్న ఆత్మకు శాంతి కలుగాలని భగవంతున్ని కోరుకుటున్నట్లు ఎండి అప్జల్‌ఖాన్ పేర్కొన్నారు.

లాల్‌గడిమలక్‌పేట్‌లో ఘనంగా బోనాల పండుగ

శామీర్‌పేట, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త

లాల్‌గడిమలక్‌పేట్ గ్రామంలో బోనాల పండుగను ప్రజలు ఆదివారం ఘనంగ జరుపుకున్నారు. శామీర్‌పేట మండలంలోని లాల్‌గడిమలక్‌పేట్ గ్రామంలో నూతనంగ నిర్మించిన నల్లపోచమ్మ దేవాలయం వద్ద నాలుగు రోజుల నుంచి ప్రత్యేక పూజలు జరుగుతున్నాయి. విగ్రహా ప్రతిష్ట, పలు పూజా కార్యక్రమాలు జరిగాయి. ఆదివారం చివరి రోజున నల్లపోచమ్మ పండుగ సందర్భంగ అమ్మవారికి బోనాలు మహిళలు ఊరేగింపుగా వెళ్లి సమర్పించారు. శ్రీనల్లపోచమ్మ అమ్మవారికి బోనాలు సమర్పించి భక్తులు మొక్కులు చెల్లించుకున్నారు. లాల్‌గడిమలక్‌పేట్ గ్రామంలో నాలుగు రోజుల నుంచి జరుగుతున్న పూజా కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, నాయకులు, గ్రామ ప్రజలు, భక్తులు పాల్గొన్నారు.

నల్లపోచమ్మ అమ్మవారికి మహిళలు బోనాలు ఎత్తి సమర్పించటానికి వెళుతున్న దృశ్యం

అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించిన మండల రైతుబందు అధ్యక్షులు కె.కృష్ణారెడ్డి

శివాలయం వద్ద అన్నదాన కార్యక్రమం

శామీర్‌పేట, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త

మహాశివరాత్రి పండుగను పురస్కరించుకుని మరుసటి రోజు ఆదివారం ఉపవాసాల విడుపు సందర్భంగ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆదివారం శామీర్‌పేట మండలంలోని అలియాబాద్ గ్రామంలోని శివాలయం వద్ద మహాశివరాత్రి పండుగ సందర్భంగ భక్తులు ఉపవాసాల విడుపును పురస్కరించుకుని భక్తుల కోసం శామీర్‌పేట మండల రైతుబంధు అధ్యక్షులు కంఠం కృష్ణారెడ్డి-శ్వేతారెడ్డి దంపతులు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. దీనికి ముందుగా శివాలయంలో భక్తులు శివున్ని దర్శించుకుని ఆ తరువాత అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రతిఏటా మహాశివరాత్రి పండుగ మరుసటి రోజును ఉపవాసాల విడుపుల సందర్భంగ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించటం జరుగుతుందని కంఠం కృష్ణారెడ్డి పేర్కొన్నారు. ఈ సారి కూడ మండల రైతుబంధు అధ్యక్షులు కంఠం కృష్ణారెడ్డి దంపతులు పాల్గొని అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. దీనిలో గ్రామానికి చెందిన భక్తులు పెద్ద సంఖ్యలో విచ్చేసి అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఘనంగా శివపార్వతుల కల్యాణ మహోత్సవం

దేవరయాంజాల్‌లోని శివాలయంలో శివపార్వతుల కల్యాణమహోత్సవం జరిగిన దృశ్యం

శామీర్‌పేట, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త

దేవరయాంజాల్‌లోని శివాలయం అన్నపూర్ణ రామలింగేశ్వరస్వామి ఆలయంలో శివపార్వతుల కల్యాణమహోత్సవం శనివారం రాత్రి ఘనంగ జరిగింది. శామీర్‌పేట మండలం తూంకుంట మున్సిపాల్టీ పరిధిలోని దేవరయాంజాల్ గ్రామంలోని శివాలయంలో అన్నపూర్ణ రామలింగేశ్వరస్వామి ఆలయంలో శనివారం రాత్రి శివపార్వతుల కల్యాణమహోత్సవం కన్నుకల పండుగగా ఘనంగ జరిగింది. మహాశివరాత్రి పండుగ పర్వదినాన్ని పురస్కరించుకుని శివాలయంలో ప్రత్యేక పూజలు, శివపార్వతుల కల్యాణమహోత్సవం కార్యక్రమం ఘనంగ జరిగింది. భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని శివపార్వతుల కల్యాణోత్సవాన్ని తిలకించారు. ఈ కార్యక్రమంలో కల్యాణమహోత్సవాన్ని సింహాద్రి దంపతులు ఘనంగ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ ఎంపిటిసి సభ్యులు భీమిడి జైపాల్‌రెడ్డి, మున్సిపాల్టీ 10వ వార్డు కౌన్సిలరన కె.నర్సింగ్‌రావు, పూజారి లక్ష్మణ్‌శర్మ, పలువురు ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, శివమండలి యూత్ అసోసిషియేషన్ సభ్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

శామీర్‌పేటలో..

శామీర్‌పేటలోని శివాలయం శ్రీభవాని రామలింగేశ్వరస్వామి మహాశివరాత్రి పండుగను పురస్కరించుకుని శనివారం అర్ధరాత్రి అభిషేకాలు, లింగోద్భవ అభిషేక పూజలు ఘనంగ జరిగాయి. ఆలయ ప్రధాన పూజారి జి.మురళీధర్‌శర్మ ఆధ్వర్యంలో శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహాశివరాత్రి పండుగ ఉపవాసాల విడుపుల సందర్భంగ ఆదివారం మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం జరిగింది. శివాలయంలో జరిగిన ప్రత్యేక పూజలు, అభిషేకాలు, లింగోద్భవ అభిషేకం, భజన కార్యక్రమంలో, జరిగిన అన్నదాన కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

రాష్ట్ర క్రీడా పోటీలకు మేడ్చల్ జిల్లా జట్టు ఎంపిక

తెలంగాణ స్పోర్ట్స్ స్కూల్‌లో రాష్ట్ర స్థాయి యూత్ అథ్లెటిక్స్ మేడ్చల్ జిల్లా నుంచి ఆ పోటీలకు పలువురు క్రీడాకారులను ఎంపిక చేసిన దృశ్యం

శామీర్‌పేట, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త

రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలకు మేడ్చల్ జిల్లా నుంచి పోటీ చేయటానికి జట్టును ఎంపిక చేశారు. ఆదివారం శామీర్‌పేట మండల తూంకుంట మున్సిపాల్టీలోని హకీంపేట్‌లో ఉన్న తెలంగాణ స్పోర్ట్స్ స్కూల్ గ్రౌండ్‌లో మేడ్చల్ జిల్లా జట్టుకు పలువురు క్రీడాకారులకు పోటీలు నిర్వహించి రాష్ట్ర స్థాయిలో జిల్లా నుంచి జట్టు పాల్గొనటానికి అండర్ 14,16,18,20 పోటీలకు ఎంపికలు నిర్వహించటం జరిగింది. మేడ్చల్ జిల్లా అథ్లెటిక్స్ అసోసిషియేషన్ నిర్వాహకులు కె.రాజశేఖర్ ఎంపికలు నిర్వహించారు. ఈ సందర్భంగ ఆయన మాట్లాడుతూ క్రీడాకారులు తమతమ లక్ష్యాలను ఎన్నుకుని కృతనిత్యంతో ముందుకు సాగాలని, విద్యతో పాటు క్రీడలు చాలా అవసరమని, క్రీడలకు అథ్లెటిక్స్ తల్లిదండ్రుల ప్రోత్సాహం అవసరమని అన్నారు. క్రీడలలో రాణించటానికి ప్రత్యేక శ్రద్ధ చూపాల్సిన అవసరం ఉందన్నారు. మేడ్చల్ జిల్లా నుంచి ఎంపికైన జట్టు రాష్ట్ర స్థాయిలో ఈ నెల 25,26తేదీలలో హన్మకొండ (వరంగల్) లో జరిగే అథ్లెటిక్స్ పోటీలు జరుగుతున్నందున జిల్లా నుంచి ఈ జట్టు పాల్గొనటం జరుగుతుందన్నారు. ఎంపికైన క్రీడాకారులు ఈ నెల 24వ తేదీన జెఎన్ఎస్ స్టేడియంలో రిపోర్టు చేయాల్సి ఉంటుందన్నారు. తమ వెంట ఒరిజినల్ బర్త్‌డే సర్టిఫికెట్స్ వెంట తీసుకవెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో అసోసిషియేషన్ నిర్వాహకులు లవకుమార్‌గౌడ్, ఒ.అశోక్, శేఖర్, బి.శంకర్, పిఇటిలు ప్రశాంత్, హర్షవర్ధన్‌రెడ్డి, మణికంఠలు పాల్గొనగా, టీమ్ మేనేజర్‌గా జి.సత్యనారాయణ ఎంపికకావటం జరిగిందని నిర్వాహకులు రాజశేఖర్ వివరించార్లు.

గాడిబాయి శివాలయంలో అన్నదానం

కొడంగల్, ఫిబ్రవరి 19ప్రభాతవార్త

కొడంగల్ పట్టణంలో ప్రసిద్ధి చెందిన పురాతన గాడిబాయి శివాలయంలో మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆదివారం అన్నాదాన కార్యక్రమం నిర్కహించారు. శనివారం మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా ఉపవాస దీక్షలు చేపట్టిన పట్టణ ప్రజలు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు కిట్టుస్వామి అద్వర్యంలో శివలింగానికి పంచామృతాభిషేకం, బిల్వార్చన, లిగాష్టకం, మహామ ం గళహారతులతో పూజలు నిర్వహించారు.

శిబిరంలో రక్తదానం చేస్తున్న దాతలు

రక్తదానం మరొకరికి ప్రాణదానం

మేడ్చల్ జోన్ ఏసీపీ వెంకట్‌రెడ్డి

మేడ్చల్, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త ః రక్తాన్ని అందించి మరోకరికి ప్రాణదానం చేయాలని మేడ్చల్ జోన్ ఏసీపీ వెంకట్‌రెడ్డి అన్నారు. చత్రపతి శివాజి జయంతి సందర్భంగా ఆదివారం మేడ్చల్ పట్టణంలోని గడిమైసమ్మ దేవాలయంలో జర్నలిస్ట్ విశ్వ, యువకుడు తారక్ ఆధ్వర్యంలో తలసేమియా వ్యాధిగ్రస్తుల కోసం రక్తదాన శిభిరాన్ని ఏర్పాటు చేశారు. ఏసీపీ ముందుగా జివాజి చిత్రపటానికి పూలమాలలు వేసి అనంతరం శిభిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సేవా దృక్పదంతో యువత సామాజిక కార్యక్రమాలు చేపట్టడం ఆదర్శదాయకమని అన్నారు. రక్తదానం చేయడమంటే మరోకరికి ప్రాణదాయం చేయడమని, ఆరోగ్యవంతులు ఇలాంటి శిభిరాల్లో పాల్గొని రక్తాన్ని అందించాలని అన్నారు. యువత సామాజిక భాధ్యతతో ప్రజా సేవలో పాల్గొనాలని ఆయన సూచించారు. కాగా ఈ శిభిరంలో 35 మంది రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ సీఐ రాజశేఖర్‌రెడ్డి, టీయూడబ్ల్యుజే మేడ్చల్ నియోజకవర్గ వర్కింగ్ ప్రసిడెంట్ హరినాథ్, యువకులు వంశీ, విజయ్, ప్రవీణ్‌గౌడ్, రాహుల్, ప్రశాంత్, తలసేమియా సికిల్‌సెల్ సొసైటీ వైద్యులు వంశీ ప్రసాద్, అరుణ, అనూరాధ, ముక్తార్, అల్లాహ్ తదితరులు పాల్గొన్నారు.

చిందు కళాకారులను ఆదుకోవాలి

భానుచందర్

చిందు కళాకారుల నాటకం

మేడ్చల్, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త ః చిందు కళాకారులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆదుకోవాలని ఎమ్మార్పీఎస్ యువసేన మేడ్చల్ మండల ప్రధాన కార్యదర్శి కుండ బానుచందర్ డిమాండ్ చేశాడు. గుండ్లపోచంపల్లి మున్సిపాలిటిలోని 5వ వార్డులో శివరాత్రి పర్వదినం సందర్భంగా చిందు కళాకారులతో సద్ది తులసి నాటకాన్ని బానుచందర్ ప్రదర్శింపజేశాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి ఆదునిక సినిమాలు, టీవీ షోలు రావడంతో కళాకారులను గుర్తింపు లేకుండా పోయిందని, వారిని ఎవరు గుర్తించడం లేదని అన్నాడు. నాటకాల ద్వారా నాగరికతను తెలియజేసి ప్రతి ఒక్కరిని ఆకట్టుకుంటున్న కళాకారుల జీవితాలు దుర్భలంగా ఉన్నాయని, వారిని ప్రభుత్వాలు ఆదుకోవాలని కోరాడు. ఈ కార్యకమ్రంలో కళాకారులు మచేందర్, నాందేవ్, బస్మయ్య, సత్తయ్య, కొండల్, చక్రపాణి, పారిజాత, భాగ్యమ్మ తదితరులు పాల్గొన్నారు.

భాషా పండితులకు న్యాయం చేయాలి

మేడ్చల్, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త ః భాషా పండితుల ఉపాధ్యాయులతో ఉన్నత తరగతుల విద్యార్థులకు భోదింపజేయడంతో వారిని తీవ్ర అన్యాయం జరుగుతున్నదని రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం మేడ్చల్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ప్రేమ్ కుమార్, వెంకటేశ్వర్లు అన్నారు. ఆదివారం వారు మాట్లాడుతూ సమాన పనికి సమాన వేతనం అనేది రాజ్యాంగం కల్పించిన హక్కని కానీ పాఠశాలలో పంతిడులు తక్కువ జీతం తీసుకుంటూ ఉన్నత తరగతులైన 10వ తరగతికి భోదన చేస్తున్నారని అన్నారు. జాబ్ చాట్ ప్రకారం వీరు తెలుగు, హిందీ పండిత్‌లు 6 నుంచి 8వ తరగతుల వరకు ప్రాథమికోన్నత తరగతులకు మాత్రమే భోధన చేయాలని, వారిని ఉన్నత తరగతులకు చెప్పించడం అన్యాయమని, దీంతో వారికి తీరని లోటని అన్నారు. సీఎం గతంలో తెలుగు మహాసభలో ఇచ్చిన మాట ప్రకారం హామిని నిలబెట్టుకుని పండితులకు పదోన్నతి కల్పించి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

ఘనంగా చత్రపతి శివాజీ జయంతి వేడుకలు

మేడ్చల్‌లో శివాజీ విగ్రహంతో ర్యాలీ నిర్వహిస్తున్న యువకులు

మేడ్చల్, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త ః మేడ్చల్‌లో చత్రపతి శివాజీ జయంతి వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించ

కొనగట్టు శివాలయంలో పూజలు చేస్తున్న కొనగట్టు శివాలయం ఫౌండర్ ట్రస్టీ చైర్మన్ సున్నపు వసంతం పద్మ దంపతులు

శివాలయంలో ఘనంగా వసంతం పద్మ దంపతుల పూజలు

చేవెళ్ళ ఫిబ్రవరి 19, ప్రభాతవార్త

చేవెళ్ల మండల కేంద్రంలోని కోనగట్టుశివాలయంలో కాంగ్రేస్ పార్టీ చేవెళ్ల నియోజకవర్గం ఇంచార్జి, కొనగట్టు శివాలయం ఫౌండర్ ట్రస్టీ చైర్మన్ సున్నపు వసంతం పద్మ దంపతులు ప్రత్యేక పూజలు చేశారు. శివుడికి రుద్రాభిషేకం చేశారు. అలయంకు వస్తున్న భక్తులకు వసతులన కల్పించారు. లింగోద్భవ అభిషేకం చేశారు.

ఎస్‌కేఆర్ ట్రస్ట్ ద్వారా ఆర్థిక సాయం

మృతుల కుటుంబాలకు ఆర్థిక సాయం అందజేస్తున్న నాయకులు

మర్పల్లి ఫిబ్రవరి 19 ప్రభాతవార్త : మర్పల్లి మండల పరిదిలోని పంచలింగాల్ గ్రామానికి చెందిన మంగలి యశోద అనారోగ్యంతో హృతి చెందగా అదే గ్రామానికి చెందిన బైండ్ల నర్సింహులు రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతూ మృతి చెదాడు ఇట్టి విషయం తెలుసుకున్నా ఎస్‌కేఆర్ ట్రస్ట్ వ్యవస్థాపకులు జిల్లా గ్రంధలయ మాజి చైర్మెన్ కొండల్‌రెడ్డి వారి ఆంత్యక్రియలకు ఒక్కరికి 5వేల రూపాయల చొప్పున 10వేల రూపాయలు వారి కుటుబాలకు పంపగా మర్పల్లి సీఏసీఎస్ చైర్మెన్ ప్రవీణ్‌రెడ్డి గ్రామస్తులతో కలసి వారి కుటుంబాలకు వెల్లి కుటుంబ సభ్యులను పరామర్శించి 5వేల నగాదును వారికి ఆందజేశారు ఈకార్యక్రమంలో ఉప సర్సంచ్ చంద్రశేకర్ మొగులయ్య కిష్టయ్య సంగయ్య రాజు సురేశ్ అంజయ్య సంగయ్యలు పాల్గొన్నారు.

నందివనపర్తిలో ఘనంగా మహాశివరాత్రి

అన్నదానలో పాల్గొన్న మాజీ ఎంపిపి రాచర్ల వెంకటేశ్వర్లు

యాచారం, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త

మండల పరిధిలోని నందీశ్వరాలయం, సిద్దేశ్వరాలయాల్లో మహాశివరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. నందీశ్వరాలయంలో శనివారం రాత్రి విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి భక్తులను అలరించారు. వివిధ గ్రామాల నుండి విచ్చేసిన భక్తులు ఉపవాసాలు, అనంతరం జాగరణ చేశారు. ఉదయం నుండి సాయంత్రం వరకు భక్తులు పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. మాజీ ఎంపిపి రాచర్ల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఆయా గ్రామాల నుండి విచ్చేసిన భక్తులకు వివిధ రకాల అన్నప్రసాదాలను అందజేశారు. గత 28 సంవత్సరాలుగా అన్నప్రసాద వితరణ గావించడం ఆనవాయితీ వస్తుందని మాజీ ఎంపిపి తెలిపారు. అర్ధరాత్రి శివపార్వతుల కళ్యాణాన్ని వేదపండితుల మంత్రోచ్చరణల మధ్య శాస్త్రోక్తంగా వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు రాజునాయక్, విజయకుమార్, మాజీ ఉపసర్పంచ్ నెర్ర భాష, ఉపసర్పంచ్ మూడేళ్ల గోవర్ధన్‌రెడ్డి, కొండాపురం శ్రీశైలం, పంది రాములు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న బిఎన్‌రెడ్డి ట్రస్టు చైర్మన్ చంద్రశేఖర్‌రెడ్డి

అన్నదానం మహాగొప్పది

కీసర,ఫిబ్రవరి19,ప్రభాతవార్తః అన్ని దానాల్లో కెల్ల అన్నదానం మహాగొప్పదని నాగారం మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి అన్నారు. కీసరగుట్టలో ఆదివారం మహాశివరాత్రి సందర్భంగా మున్నూరు కాపు సంఘం ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదానం కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కీసరగుట్టలో జరిగే మహశివరాత్రి బ్రహ్మోత్సవాలకు విచ్చేయుచున్న భక్తులకు, క్రీడలు ఆడడానికి వచ్చిన విద్యార్థులకు, పోలీసులకు, అన్ని శాఖ అధికారులకు వివిద సంఘాల నేతలు అన్నదానం చేయడం అభినందించదగ్గ విషయమన్నారు. ఈ కార్యక్రమంలో మున్నూరుకాపు రాష్ట్ర ఉపాధ్యక్షులు మామిండ్ల శ్రీనివాస్ పటేల్, మండల అధ్యక్షులు చిందం మహేందర్ పటేల్, ప్రధాన కార్యదర్శి చంద్రి శ్రీనివాస్ పటేల్, కోశాధికారి పోతంశెట్టి వెంకటేశ్వరరావు, రాష్ట్ర మున్నూరు కాపు సంఘం నాయకులు మీసాల చంద్రన్న, సామల వేణు, వేల్పుల శ్రీనివాస్, సురేష్, తేళ్ల శ్రీధర్, కర్ర వెంకన్న, ఏనుగు వెంకటేశ్వర్లు సంద ముత్తన్న, కంభం కనకన్న, ఆకుల సురేష్, చందుపట్ల రాజన్న, తోట నరేష్, ఉప్పు వీరేష్, ఆకుల భాస్కర్, కొంతం శ్రీనివాస్, చేవూరి సుధాకర్, తాడిశెట్టి రాజయ్య, నాయకం రాంనర్సయ్య, గంధ్ర కమలకర్, డెగల క్రిష్ణ, రాజు, గంధం లక్ష్మన్, రాంశెట్టి వెంకటేష్, కంభం రమేష్, బామన్ల శ్రీను, అభిరాం, కాశెట్టి కుమార్, కూన మహేష్ పాల్గొన్నారు.

అన్నదానంలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి

కోట్‌పల్లి మండల కేంద్రంలో చత్రపతి శివాజీ జయంతి వేడుకలో పాల్గొన్న మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్

భరతమాత ముద్దుబిడ్డ శివాజీ

చౌడపూర్ ఫిబ్రవరి19,ప్రభాతవార్త : హింధూధర్మ రక్షకుడు ఛత్రప తి శివాజీ జన్మదినం సందర్భంగా మండల పరిధిలోని పలు గ్రా మాల్లో యువజన సంఘాల ఆధ్వర్యంలో చిత్రపటానికి పూలమా లలు వేసి, శివాజీ యొక్క చర్రితను గుర్తు చేసుకున్నారు. మండల పరిధిలోని చౌడపూర్, మందిపాల్, వీరాపూర్ గ్రామ యువకులు కలిసి మండల కేంద్రంలో పెద్ద ఎత్తున బైక్ ర్యాలీ నిర్వహిం చారు. కాషాయ జెండాలతో జై శివాజీ నినాదాలతో యువకులు అధిక సంఖ్యలో ఉత్సా హంగా పాల్గొన్నారు. శ్రీనివాస్ రెడ్డి, బందయ్య, రాజేష్, గోపాల్, నరేష్, యాదగిరి, శరత్, వెంకటేష్, కృష్ణ, ప్రసాద్, వెంకటేష్, జనార్ధన్ పాల్గొన్నారు.

నాగారంలో..

శివాజీ జయంతిలో పాల్గొన్న ఆంజనేయులు గౌడ్, తదితరులు

నాగారం ఫిబ్రవరి19,ప్రభాతవార్త : మొఘల్ సామ్రాజాన్ని గడగడలాడించిన చత్రపతి శివాజీ హిందూ ధర్మా పరిరక్షకుడని నాగారం మున్సిపల్ కౌన్సిలర్ గూడూరు ఆంజనేయులు గౌడ్ అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని 7వ. వార్డు రేణుక ఎల్లమ్మ కాలనీలో ఆదివారం ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు సురేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం స్థానిక కౌన్సిలర్ గూడూరు సబిత ఆంజనేయులు గౌడ్ చత్రపతి శివాజీ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. మాజీ వార్డు సభ్యులు చిన్నం రాజు సాయినాథ్, రేణుక ఎల్లమ్మ కాలనీ అధ్యక్షుడు వేముల భిక్షపతి గౌడ్, సురేష్ కుమార్, ప్రసాద్, లక్ష్మీ నారా యణ, మురళీ, మహేందర్, నవీన్ గౌడ్, కుశల్ యాదవ్, చందు, రాజు, షౌకాత్, శివాజీ, యూత్ అసోసియేషన్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

కోట్‌పల్లి మండలంలో ..

కోట్‌పల్లి, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త; చత్రపతి శివాజీ మహరాజ్ జయంతి వేడుకలు కోట్‌పల్లి మండల కేంద్రంలో ఆదివారం నాడు బస్టాండ్ వద్ద ఉన్న చత్రపతి ప్రతిమకు పూలమాల వేసి నివాళులు ఆర్పించారు. ఈసందర్భంగా మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉప్పరి మహేందర్ మాట్లాడుతూ. భారత దేశన మరాఠా సామ్రాజ్యాన్ని నెలకోల్పి మొఘల్ సామ్రాజ్యాన్ని ఎదిరించి మరాఠా వీరుడిగా పేరు గాంచిన భారతమాత ముద్దుబిడ్డ అన్నారు, భారతదేశంలో హిందూ ధర్మానికి వన్నె తెచ్చిన వీరుడు శివాజీ చత్రపతి అన్నారు. బిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షులు శ్రీనివాస్‌గుప్తా, ఎస్ఎంసి చైర్మన్ యాదగిరి, గ్రామ పెద్దలు సూరయ్యగౌడ్, కృష్ణకుమార్, మోసిన్, రవిగౌడ్, నిఖిల్, తమ్మలి శ్రీనివాస్, శేఖర్, సుశీల్‌కుమార్, మంగళి నాగేష్, అనిల్‌కుమార్, దినేష్‌కుమార్, ఉప్పరి రమేష్, రవికుమార్, బందప్ప, శివాజీ, యువజన సంఘం అధ్యక్షులు మహేష్‌గౌడ్, కిషోర్, హరి, శివకుమార్, బ్రహ్మం, దిలీప్, గోపాల్, చిన్న, అదిల్, శ్రీనివాస్, సాయిగౌడ్, సురేష్, శివాజీ పాల్గొన్నారు,

యాచారంలో..

యాచారం, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త

ఛత్రపతి శివాజి మహారాజ్ జయంతి వేడుకలను ఆదివారం మండలంలోని నందివనపర్తి, నల్లవెల్లి, మాల్, యాచారం గ్రామాల్లో ఎబివిపి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ వెంకటరమణ, పలువురు నాయకులు ఛత్రపతి శివాజి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి మాట్లాడారు. ఈ యువజన సంఘం నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

పరిగిలో..

పరిగి ఫిబ్రవరి19,ప్రభాతవార్త : చత్రపతి శివాజీ జయంతి వేడుకల సందర్భంగా వెంకటేశ్వర స్వామి గుడి దగ్గర నుంచి పరిగి టౌన్ మొత్తం శోభయాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పరిగి ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి, మాజీ ఎంపి కొండ విశ్వేశ్వర్ రెడ్డి, హాజరై శివాజీకి నివాళులర్పించి ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మిట్ట పరమేశ్వర్ రెడ్డి, బిఆర్ఎస్ రాష్ట్ర యువ నాయకులు కొప్పుల అనిల్ రెడ్డి, ఎంపిపి అరవింద్, ప్రవీణ్ కుమార్ రెడ్డి, జిల్లా సీనియర్ నాయకులు మున్సిపల్ చైర్మన్ అశోక్, సింగిల్ విండో వైస్ ప్రెసిడెంట్ భాస్కర్, కౌన్సిలర్ రవి, వెంకటేష్, పరిగి మండల పార్టీ ప్రెసిడెంట్ ఆంజనేయులు, పరిగిటౌన్ ప్రెసిడెంట్ సంతోష్, జ్యోతిర్లింగం వెంకటేష్, కుమార్, రఘువీర్, రూప్‌ఖాన్ పేట్ సర్పంచ్ నరసింహ ,యువకులు పార్టీ కార్యకర్తలు, పాల్గొన్నారు.

కొత్తూర్‌లో..

కొత్తూర్, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త :

ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా ఆదివారం కొత్తూర్ మున్సిపాలిటీ కేంద్రంలో ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి ఉత్సవాలు హిందూ సంఘాల ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బీజేపీ పార్టీ ఏపీ మిథున్‌రెడ్డి, నాగరాజుచారి, ప్రేమేందర్‌రెడ్డి పాల్గొని జెండా ఊపి బైక్ ర్యాలీని ప్రారంభించారు. ఛత్రపతి శివాజీ విగ్రహాన్ని ఊరేగిస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈసందర ్భంగా హిందూ సంఘాల నాయకులు మాట్లాడుతూ.... శివాజీ ఛత్రపతి హిందూ ధర్మ పరిరక్షణకై పాటుపడిన గొప్ప వ్యక్తిని ప్రతి ఒక్క హిందువుకు ఆదర్శమన్నారు. యువత ఆయనను ఆదర్శంగా తీసుకుని దేశం కోసం ధర్మం కోసం పాటుపడాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. ఈకార్యక్రమంలో శివాజీ ఉత్సవ కమిటీ అధ్యక్షులు వీరమోని రాజు, శేఖర్‌గౌడ్, నరేష్‌చారి, శివకుమార్‌చారి, అరవింద్, ప్రవీణ్, శ్రీకాంత్, హర్షవర్ధన్, నవీన్, నరసింహ్మారెడ్డి, భరత్, బ్రిజేష్, నీలకంఠం, మురళి, ఉదయ్‌కిరణ్, రాజేందర్ రాంజి, సంతోష్, సురేష్ తదితరులు ఉన్నారు.

పూడూరులో..

పూడూరు, పిబ్రవరి 19, ప్రభాతవార్త : బహుజన సామాజిక న్యాయపాలకుడు ఛత్రపతి శివాజీ మహరాజ్ ఆశయసాధనకు ప్రతిఒక్కరు కృషిచేయాలని పలువురు మేధావులు పేర్కొన్నారు. ఛత్రపతి శివాజీ 393వ జయంతి సందర్భంగా ఆదివారం పూడూరు మండలం పరిధిలోని చెన్‌గోముల్, పూడూరు గ్రామాల్లో ర్యాలీలు నిర్వహించగా, కడ్మూరు, మేడిపల్లికలాన్, మన్నెగూడ, గొంగుపల్లి, చింతల్‌పల్లి, ఎన్కెపల్లి తదితర గ్రామాల్లో శివాజీ విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలలువేసి నివాళ్లు అర్పించారు. భారతీయ జనతాపార్టీ వికారాబాద్‌జిల్లా అద్యక్షుడు మల్లేశం, మండల పార్టీ అద్యక్షుడు అనీల్, మండల కాంగ్రెస్‌పార్టీ అద్యక్షుడు సురేందర్, మండల పరిషత్తు మాజీ ఉపాద్యక్షుడు మాణిక్యంగౌడ్, నాయకులు వేణు, రాఘవేంద ్రగౌడ్, నరేందర్, పోచయ్య పాల్గొన్నారు.

షాబాద్‌లో..

షాబాద్, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త : ఛత్రపతి శివాజీ మహారాజ్‌ను ఆదర ్శంగా తీసుకోవాలని భజరంగ్‌దళ్ జిల్లా కో కన్వీనర్ గూడెం రమేష్ తెలిపారు. ఆదివారం ఛత్రపతి శివాజీ జయంతిని పురస్కరించుకుని నాగర్‌గూడ చౌరస్తా నుండి షాబాద్ మండల కేంద్రం వరకు ర్యాలీ నిర్వహించి అనంతరం షాబాద్‌లో ఆన్‌మోల్ గార్డెన్‌లో సభ నిర్వహించారు. ప్రతి ఒక్కరు ఆయనను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో నాయకులు ప్రవీణ్, పాండు, మాణెయ్య, రాము, గోపాల్, హరీష్, మహేష్, భజరంగ్‌దళ్ నాయకులు, హిందూ సంఘాల నాయకులు తదితరులు ఉన్నారు.

అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎంపిపి శివశంకర్‌గౌడ్

శివుడి అనుగ్రహం ఉంటే అన్ని సాధ్యమే..!

అందరూ సంతోషంగా ఆరోగ్యంగా ఉండాలి

మాజీ ఎంపిపి ఎం శివశంకర్ గౌడ్

నందిగామ, ఫిబవరి, 19 ప్రభాతవార్త : లోక కళ్యాణం కోసం అవతరించిన మహాశివుడి అనుగ్రహం ఉంటే అసాధ్యమనుకున్న పనులన్నీ సుసాధ్యం అవుతాయని ఉమ్మడి మండలాల మాజీ ఎంపిపి శివశంకర్ గౌడ్ అన్నారు. ఆదివారం మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా నందిగామ మండలం నర్సప్పగూడ శ్రీ వేంకటగిరి కొండపై జాగారంలో ఉన్న భక్తిజను లకు మాజీ ఉపసర్పంచ్ నీరటి రవీందర్ ముదిరాజ్ అన్నదానం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మాజీ ఎంపిపి సర్పంచ్ గోవింద్ అశోక్, ఉపసర్పంచ్ కాట్నం శేఖర్‌లలో కలిసి పూజలనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెంకటగిరి కొండపై ఉన్న శివలింగం ప్రదేశాన్ని ఆధ్యాత్మిక కేంద్రంగా పిక్నిక్ స్పాట్‌గా అన్ని హంగులతో తీర్చిదిద్దడం కోసం తనవంతు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో సుదర్శన్‌గౌడ్, జంగిలి కుమార్, మల్లేష్, అశోక్, వక్కల అశోక్, జగ్గ శేఖర్, బాల్‌రాజ్, గోవింద్ శేఖర్ యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

కన్నుల పండువగా మల్లన్న కళ్యాణం

భక్తిశ్రద్ధలతో బోనాలు సమర్పించిన ప్రజలు

బోనం ఎత్తుకుని వెళ్తున్న మహిళ పక్కన సర్పంచ్ జెట్ట కుమార్

నందిగామ, ఫిబవరి, 19 ప్రభాతవార్త : నందిగామ మండలం బండోనిగూడలో ఆదివారం మల్లన్న దేవుని కల్యాణ మహోత్సవం కన్నుల పండువగా సాగింది. ఈ సందర్భంగా సాంప్రదాయ పద్ధతిలో మహిళలు బోనాలు ఎత్తుకుని బాజభజంత్రీలమధ్య పోతురాజుల ఆటలు విన్యాసాలమధ్య ఊరేగింపు నిర్వహించి అత్యంత భక్తిశ్రద్ధలతో బోనం సమర్పించి మొక్కబడులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ జెట్టకుమార్ మాట్లాడుతూ మల్లన్న దేవుని కృపాకటక్ష్యంతో ప్రజలందరూ సుఖసంతోషాలతో సిరిసంపదలతో ఉండేలా దీవించమని భగవంతుడుని వేడుకున్నట్లు చెప్పారు. ఈ వేడుకల్లో జెట్ట శంకరయ్య, బండమల్లేష్, కూతురు బుచ్చయ్య, బండ శ్రీశైలం, పసుల బుచ్చయ్య, ఆంజనేయులు, పాండు సాములయ్య శ్రీను, నర్సిప్పగూడ బిఆర్ఎస్ నాయకుడు జంగలి కుమార్ పాల్గొన్నారు.

పరమశివునికి పూజలు చేసిన ఎంపిపి దంపతులు

వెంకమ్మగూడలోని మల్లిఖార్జున దేవాలయంలో పూజలో పాల్గొన్న ఎంపిపి కుటుంబ సభ్యులు

నందిగామ, ఫిబవరి, 19 ప్రభాతవార్త : నందిగామ మండలం వెంకమ్మగూడలో ఉన్న పురాతన శ్రీమల్లిఖార్జున స్వామి దేవాలయంలో ఆదివారం మహాశివరాత్రి పర్వదిన సందర్భంగా ఎంపిపి ఎం ప్రియాంక-శివశంకర్‌గౌడ్ దంపతులు కుటుంబ సభ్యులతో కలిసి పూజలు చేశారు. ప్రజలందరికి మంచి జరిగేలా దీవించమని వేడుకుంటూ ఉపవాస దీక్షలను విరమించారు. ఈ కార్యక్రమంలో మంచన్‌పల్లి రాములుగౌడ్, లక్ష్మమ్మ, రాజుగౌడ్, సంధ్య, ప్రణవ్ రిషిత తదితరులు పాల్గొన్నారు.

కమనీయం శివపార్వతుల కళ్యాణం

కడ్తాల్,ఫిబ్రవరి 19 ప్రభాతవార్త : కడ్తాల్ మండలంలోని మైసిగండి శ్రీ మైసమ్మ దేవత శివాలయ, రామాలయ దేవస్థానంలో మహాశివరాత్రిని పురస్కరించుకుని భక్తులతో ఆలయం కిక్కిరిసిపోయాయి. అభిషేకాలతో భక్తులు పరమశివుని కొలిచి తరించారు. శివపార్వతుల కళ్యాణోత్సవం సందర్భంగా శివాలయం, రామాలయంలో ఉన్న స్వామివారి మూల విగ్రహాలకు ఆలయ ఫౌండర్ ట్రస్టీ ఛైర్మన్ సిరోలిపంతునాయక్, ఈఓ స్నేహలత ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి డప్పు వాయిద్యాలతో భజనపరులు ఉత్సవ మూర్తులను ఊరేగించారు. ఉత్సవ మూర్తులకు ఆలయ అర్చకులు ఘన స్వాగతం పలికి ఏర్పాటు చేసిన పచ్చని తోరణంలో స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించి ఆలయ అర్చకులు కళ్యాణం కనుల పండుగగా నిర్వహించారు. పెద్ద సంఖ్యలో భక్తులు కళ్యాణం తిలకించి పావనపుణ్యులయ్యారు. కార్యక్రమంలో తహసిల్దార్ జ్యోతి, ట్రస్టు సభ్యులు రాహుల్, ఆర్‌పి భాస్కర్, ప్రధాన అర్చకులు మందారం యాదగిరి, ఆలయ సిబ్బంది చంద్రయ్య, దేవేందర్, కృష్ణయ్య, శ్రీనివాస్, రమాదేవి పాల్గొన్నారు.

చదువుతో పాటు యువత క్రీడల్లో రాణించాలి : శ్రీవర్ధన్‌రెడ్డి.

కొందుర్గు, ఫిబ్రవరి 19, (ప్రభాతవార్త) : యువకులు చదువుతో పాటు ఇష్టమైన క్రీడలను ఎంపిక చేసుకొని దాంట్లోనే పాల్గొని రాణించాలని తెలంగాణ విమోచన కమిటీ ఛైర్మన్ నెల్లి శ్రీవర్ధన్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం ఛత్రపతి శివాజీ యువజన సంఘం కొందుర్గు ఆధ్వర్యంలో కొందుర్గులో ఏర్పాటు చేసిన 9వ రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలను ఆయన ప్రారంభించారు. శివాజీ జన్మదినం నాడు ఆ మహాత్ముడి పేరు మీద పోటీలు నిర్వహించడం పట్ల ఆయన యూత్ సభ్యులను అభినందించారు. వైస్ ఎంపీపీ రాజేష్‌పటేల్, సర్పంచు ఆదిలక్ష్మీయాదయ్య, వివిధ పార్టీల నాయకులు పాలమూరు విష్ణువర్ధన్‌రెడ్డి, రాములుగౌడ్, కుర్మయ్య, కొమర బండ శ్రీశైలం, బోమ ఆశోక్, మోడు నరేందర్, గుంటి నరేష్, యాదయ్య, మొద్దు వంశీ, రామస్వామి, ఆనంద్, నరేందర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

పెంటయ్య ఏర్పాటు చేసిన అన్న దాన కార్యక్రమాన్ని ఆదివారం చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య ప్రారంభించారు. ఎంపిపి మల్గారి విజయలక్ష్మి, జడ్‌పిటిసి మర్పల్లి మాలతీ, సర్పంచ్ శైలజ, మాజీఎంపిపి బాల్‌రాజ్, మండల పార్టీ అధ్యక్షుడు ప్రభాకర్, మర్పల్లి క్రిష్ణారెడ్డి తదితరులు (చేవెళ్ళ - ప్రభాతవార్త)

ఓంకారేశ్వర స్వామి దర్శించుకున్న నేతల దృశ్యం

ఓంకారేశ్వర స్వామిని దర్శించుకున్న నేతలు

చౌడపూర్ ఫిబ్రవరి19,ప్రభాతవార్త : మండల కేంద్రంలోని మందిపాల్ గ్రామంలో గల ఓంకారేశ్వర స్వామి దేవాలయం శివరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆదివారం ముఖ్యనేతలు దర్శించుకున్నారు. వికారాబాద్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు టి.రామ్‌మోహన్ రెడ్డి, కెఎస్ఆర్ ట్రస్ట్ చైర్మన్ శరత్ కుమార్ రెడ్డి, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ప్రహ్లాద రావు, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు అశోక్ బిజెపి మండల అధ్యక్షుడు బందయ్య, శివకుమార్, శివశంకర్, మఠం రాజశేఖర్, శరత్, రాము, చంద్రకాంత్, పుల్లప్ప పలువురు నాయకులు స్వామివారిని దర్శించుకున్నారు. పూజల్లో పాల్గొన్న నేతలకు ఆలయ కమిటీ ద్వారా సత్కరం అందించారు.

అన్నదానం కార్యక్రమంలో చైర్మన్ చంద్రారెడ్డి

అన్నదానం చేస్తున్న చైర్మన్ చంద్రారెడ్డి

నాగారం ఫిబ్రవరి19,ప్రభాతవార్త : కీసరగుట్టలో శ్రీ రామలింగేశ్వర స్వామి సన్నిధిలో కీసర మండలం ఆధ్వర్యంలో మున్నూరు కాపు సంఘం అన్నదాత కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా నాగారం మున్సిపాలిటీ చైర్మన్ చంద్రారెడ్డి హాజరై అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించి భక్తులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడు విహెచ్ మహేందర్ పటేల్, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ పటేల్, కోశాధికారి పి.వెంకటేశ్వరరావు పటేల్, కౌన్సిలర్ శ్రీనివాస్ గౌడ్, దయాకర్ రావు, సంఘం సభ్యులు పాల్గొన్నారు.

కవయిత్రి మొల్ల విగ్రహావిష్కరణను విజయవంతం చేయాలి

పోస్టర్లను ఆవిష్కరిస్తున్న దృశ్యం

యాచారం, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త

ఈ నెల 26న యాచారం మండల కేంద్రంలో నిర్వహించే కవయిత్రి మొల్ల విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఆడాల గణేష్ పిలుపునిచ్చారు. ఆదివారం ఇబ్రహీంపట్నంలో జరిగిన కార్యక్రమంలో విగ్రహావిష్కరణ కార్యక్రమాలకు సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కవయిత్రి మొల్ల విగ్రహావిష్కరణతో పాటు నియోజకవర్గ స్థాయి కుమ్మరుల ఆత్మగౌరవ సభను నిర ్వహిస్తున్నందున కుమ్మరి సంఘం నాయకులు, సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొని విజయ వంతం చేయాలన్నారు. కాసుల పాండు, కొండాపురం నాగరాజు, కొండాపురం శ్రవణ్‌కుమార్, జయప్రకాష్, ఏరుకొండ రాములు, ఎల్లేశ్వర్, బస్వపురం కృష్ణ, మైలార ం బలరాం, మల్లేష్, యాదగిరి, సంఘం లడ్డు, శివ, శ్రీశైలం, కొండలు పాల్గొన్నారు.

నెమలిగుట్టలో అన్నదాన కార్యక్రమం

తలకొండపల్లి ఫిబ్రవరి19,ప్రభాతవార్త : తలకొండపల్లి మండల పరిధిలోని వెంకటాపూర్ గెట్ దగ్గర నెమలి గుట్టలో శివరాత్రి సందర్భంగా మూడవత్ చెందర్ దాతల సహకారంతో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు కుమ్మరి శంకర్ హాజరై ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మూడవత్ శంకర్, మాజీ ఎంపిటిసి కడమోని రవి, నాయకులు మద్దూరి సత్యం, హైదరాబాద్ ఉమెన్ వెంకటయ్య, పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

రైటప్: భక్తులకు అన్నదానం చేస్తున్న నాయకులు

సుధాకర్ రెడ్డిని పరామర్శించిన శ్రీనివాస్ యాదవ్

తలకొండపల్లి ఫిబ్రవరి19,ప్రభాతవార్త : తలకొండపల్లి మండల పరిధిలోని చంద్రధన గ్రామ ఎంపిటిసి బండెల సుధాకర్ రెడ్డి ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ సీనియర్ నాయకులు సిఎల్ శ్రీనివాస్ యాదవ్ ఆస్పత్రికి వెళ్లి సుధాకర్ రెడ్డిని పరామర్శించి మనోధైర్యం చెప్పారు. ఆయనను పరామర్శించిన వారిలో దస్తగిరి, శివశంకర్ రెడ్డి, మహేష్ నేత, తదితరులు పాల్గొన్నారు.

అల్వాల్‌లో బండలాగుడు పందెం పోటీలు

- ప్రారంభించిన ఎమ్మెల్యే అంజయ్యయాదవ్.

షాద్‌నగర్, ఫిబ్రవరి 19, (ప్రభాతవార్త) : షాద్‌నగర్ నియోజకవర్గం కేశంపేట మండల పరిధిలోని అల్వాల్ గ్రామ పంచాయతీలో మహాశివరాత్రి పర్వదినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రతి ఏటా ఎండ్ల బండ్లతో బండలాగుడు పందెం పోటీలను నిర్వహిస్తారు. ఈ మేరకు ఆదివారం నిర్వహించిన బండలాగుడు పందెం పోటీలకు ముఖ్యఅతిథులుగా షాద్‌నగర్ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్, కేశంపేట జడ్పీటీసీ తాండ్ర విశాలశ్రా వణ్‌రెడ్డిలు హాజరయ్యారు. ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ బండలాగుడు పందెం పోటీలను ప్రారంభించారు. అనంతరం జరిగిన అన్నదాన కార్యక్రమాన్ని జడ్పీటీసీ తాండ్రవిశాలశ్రావణ

ఎమ్మెల్యే సాయన్న పార్థివ దేహాన్ని సందర్శించిన టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్, మాజీ ఎంపీ ఖమ్మం పాటి రాంమోహన్ రావ్, ఎమ్మెల్యే ముఠాగోపాల్, టిడిపి నేతలు ముప్పిడిగోపాల్,నరేశ్,వేణు తదితరులు, ఎమ్మెల్యే సాయన్న పార్థివ దేహానికి శ్రద్ధాంజలి ఘటిసస్తున్న మెడికల్ చైర్మన్ డాక్టర్ ఎర్రోళ్ల శ్రీనివాస్ తదితరులు

తెలంగాణా గోల్డ్ అండ్ సిల్వర్ రిఫైనరీస్ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో పాల్గొన్న మహిళలు, కార్యక్రమంలో పాల్గొన్న రామ్‌నగర్ కార్పొరేటర్ రవిచారి

ఘనంగా ఛత్రపతి శివాజీ మహారాజ్ 393వ జయంతి

పికెట్ చౌరస్తాలో ఛత్రపతి శివాజీ జయంతి వేడుకల్లో ప్రసంగిస్తున్న మాజీ మేయర్ బండ కార్తీక రెడ్డి తదితరులు

ఛత్రపతి శివాజీకి నివాళులర్పించిన జంపనప్రతాప్

జెండా ఊపి ర్యాలీని ప్రారంభిస్తున్న కొలన్ శ్రీనివాస్‌రెడ్డి

శివాజీ మహారాజ్ జయంతి వేడుకల్లో పాల్గొన్న శాంతిసాయిజన్ శేఖర్

శివాజీ కటౌట్‌కు నివాళులు అర్పిస్తున్న సిపిఐ నేతలు

బేగంపేట.. హిందూ హృదయ సామ్రాట్ ఛత్రపతి శివాజీ మహారాజ్ 393వ జయంతి వేడుకలు నిర్వహించుకోవడం ఎంతో సంతోషంగా ఉందని,మేడ్చల్ జిల్లా భాజపా మాజీ ఉపాధ్యక్షులు నెమలి ఆనంద్ అన్నారు.ఛత్రపతి శివాజీ జయంతిని పురస్కరించుకొని యువమోర్చా నాయకులు వినయ్,ప్రమోద్‌ల ఆహ్వానం మేరకు బేగంపేట మాతాజీ నగర్ నుంచి ప్రారంభమైన శోభా యాత్రలో పెద్ద ఎత్తున యువకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నెమలి ఆనంద్ ముందుగా శివాజీ మహారాజ్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఛత్రపతి శివాజీ అత్యంత ధైర్య సాహసాలు,విలువలు కలిగిన మహోన్నత వ్యక్తి అని కొనియాడారు.మాతాజీ నగర్ లో ప్రారంభమైన శోభాయాత్ర బేగంపేట, మయూరిమార్గ్,శ్యాంలాల్ బిల్డింగ్,ప్రకాష్‌నగర్,పాటిగడ్డ వరకు సాగింది.ఈ శోభాయాత్రలో మధు,సాయి, స్వామి,నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.

బేగంపేట.. ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు ఆదివారం జనరల్ బజార్ లో ఘనంగా జరిగాయి.తెలంగాణా గోల్డ్ అండ్ సిల్వర్ రిఫైనరీస్ అసోసి యేషన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలలో మహారాష్ట్రకు చెందిన బ్యాండ్‌తో అసోసియేషన్ సభ్యులు, మహారాష్ట్రీయులు జై శివాజీ,జైజై శివాజీ మహారాజ్‌కీ అంటూ మహంకాళీ వీధి,సుభాష్ రోడ్, బాటా పాట్ మార్కెట్,మీదుగా మార్కెట్ స్ట్రీట్ లోని శివాజీ విగ్రహం వరకు ఊరేగింపు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఏడు సంవత్సరాల చిన్నారి మైథిలీ శివాజీ మహారాజ్ గురించి చేసిన ప్రసంగం అందరినీ ఉత్తేజితులను చేసింది.ఈ సందర్భంగా అసోసియేషన్ సికిం ద్రాబాద్ ప్రాంత అధ్యక్షులు ఆనంద్ పాటిల్ మాట్లాడుతూ ఛత్రపతి శివాజీ ఖ్యాతి పొందిన శివాజీ రాజే భోంస్లే పశ్చిమ భారత దేశాన మరాఠా సామ్రాజ్యాన్ని నెలకొల్పి మెఘల్ సామ్రాజ్యాన్ని ఎదిరించాడన్నారు.ఈ కార్యక్రమంలో రాంగోపాల్‌పేట కార్పొరేటర్ చీరె సుచిత్రా శ్రీకాంత్,మాజీ కార్పొరేటర్ అత్తెల్లి అరుణా శ్రీనివాస్‌గౌడ్,బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షులు అత్తెల్లి శ్రీనివాస్‌గౌడ్,బీజేపీ డివిజన్ అధ్యక్షులు ఆకుల ప్రతాప్,మహంకాళీ ఏసీపీ రమేష్,ఇన్స్‌పెక్టర్ కావేటి శ్రీనివాసులు, తెలంగణా శాఖ అధ్యక్షులు ప్రకాష్ పాటిల్, అసోసియేషన్ కార్యదర్శి సురేష్ బూస్లే, సభ్యులు ప్రవీణ్,విశాల్,నరేష్,అజిత్ అసోసియేషన్ సలహాదారులు జగదీష్ ప్రసాద్ వర్మ,మానేపల్లి రామారావు తదితరులు పాల్గొన్నారు.

చిక్కడపల్లి.. భారత దేశాన మరాఠా సామ్రాజ్యాన్ని నెలకొల్పి మొగల్ సామ్రాజ్యాన్ని ఎదిరించి మరాఠా వీరుడిగా పేరుగాంచిన భరతమాత ముద్దుబిడ్డ ఛత్రపతి శివాజీ అని రామ్‌నగర్ కార్పొరేటర్ రవిచారి అన్నారు. ఆదివారం ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి కార్యక్రమం బాగ్‌లింగంపల్లి నెహ్రూనగర్ ప్రాంతంలో స్థానిక బస్తీ సంఘం నాయకులు నాగరాజ్, రమేశ్, విఘ్నేష్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా ఛత్రపతి శివాజీ మహారాజ్ చిత్రపటానికి నివాళులు అర్పించిన అనంతరం రవిచారి మాట్లాడుతూ స్త్రీని గౌరవించి, హిందూ ధర్మానికి వన్నెతెచ్చిన వీరుడు ఛత్రపతి శివాజీ మహారాజ్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో బస్తీ సంఘం నేతలు విఘ్నేష్, దేవేందర్, కిషోర్, మల్లేష్, రవి, సన్నీ, ఆంజనేయులు, వెంకటేశ్, మహేష్, శ్రీశైలం, తరుణ్, నరసింహా పాల్గొన్నారు. అంతకుముందు కాషాయ జెండాను రవిచారి ఆవిష్కరించారు.

మొగల్ రాజులను గడగడలాడించిన ఛత్రపతి శివాజీ : బండ కార్తీక రెడ్డి

కంటోన్మెంట్.. మరాఠ ఎసామ్రాజ్యాన్ని ఏర్పాటు చేసి మొగల్ రాజులను గడగడలాడించి కోట్ల భారతీయులకు ధైర్యాన్ని అందించిన గొప్ప వ్యక్తి ఛత్రపతి శివాజీ అని మాజీ ఎంపీ వివేక్, మాజీ గ్రేటర్ మేయర్ బండ కార్తీకరెడ్డి, ఛత్రపతి శివాజీ 393వ జయంతిని పురఎస్కరించుకొని అదివారం బిజెవైఎం అధికార ప్రతినిధి ఎసింధునూరి విశ్వఎషాంత్ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి వారు ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఛత్రపతి శివాజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పేదలకు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని వారు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మోండా డివిజన్ కార్పోరేటర్ కొంతం దీపిక, బిజెపి నాయకులు టోపీ శంకర్, రాజ్ మల్లేశ్ పాల్గొన్నారు.

ఛత్రపతి శివాజీ గొప్ప సాహస వీరుడు

ఛత్రపతి శివాజీ గొప్ప సాహస వీరుడని,యువత ఆయన అడుగుజాడల్లో నడవాలని కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపనప్రతాప్ తెలిపారు. ఛత్రపతి శివాజీ 393వ జయంతిని పురస్కరించుకొని బోయిన్‌పల్లి ప్లే గ్రౌండ్‌లో స్వామి వివేకా నంద వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా శివాజీ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మహంకాలి జిల్లా అధికార ప్రతినిధి బి.ఎన్.శ్రీనివాస్, అసోసియేషన్ ప్రతినిధులు భాస్కర్‌రెడ్డి, శేఖర్ యాదవ్, క్రిష్ణ, జంపన పవన్, పెరుక మహేందర్, అజిత్ కళ్యాణ్ పాల్గొన్నారు.

ఛత్రపతి శివాజీ జయంతి సందర్భంగా బైక్‌ర్యాలీ నిర్వహించిన బజరంగ్‌దళ్

నిజాంపేట్.. ఛత్రపతి శివాజీ మహరాజ్ జయంతిని పురస్కరించుకొని నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరి ధి రాజీవ్‌గృహకల్ప నుంచి లింగపల్లి తుల్జా భవాని మాత ఆలయం వరకు జై శివాజీ మహరాజ్ నినాదాలతో నిర్వహించిన బైక్ ర్యా లీని కొలన్ శ్రీనివాస్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ భరతమాత ముద్దుబిడ్డ గొప్ప దేశభక్తుడు, హిందూ ధర్మాన్ని కాపాడిన ధీరుడు ఛత్రపతి శివాజీ మహరాజ్ అని కొనియాడారు. ఛత్రపతి శివాజీని ఈ దేశపు యువత ఆదర్శంగా తీసుకొని హిందూ ధర్మ పరిరక్షణకై పోరాటం చేయాలన్నారు. ఈ సందర్భంగా బాచుపల్లి సీఐ నరసింహారెడ్డిని శాలువాతో సత్కరించారు.ఈ ర్యాలీలో వెంకటేషం,రాము,శ్రీను, నరసింహయాదవ్, మహేష్‌యాదవ్, కేశవ్, వినీత్,సాయి కిరణ్, మాణిక్య ప్రభు, సత్య,పవన్,అనిల్,రాజు కాలనీవాసులు, భజరంగ్‌దళ్ కార్యకర్తలు పాల్గొన్నారు.

శివాజీ యువజన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా చత్రపతి శివాజీ జయంతి వేడుకలు

నాచారం.. నాచారం శివాజీ యువజన సంఘం ఆధ్వర్యంలో చత్రపతి శివాజీ జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులఅఉగా గ్రేటర్ బీఆర్ఎస్ సీనియర్ నాయకులు సాయిజన్ శేఖర్ పాల్గొని చత్రపతి శివాజీ మహరాజ్‌కు పూలమాలలు అర్పించారు. ఈ కార్యక్రమంలో ధర్మ రక్షణ సేవా సమితి అధ్యక్షులు ఆవుల అభిషేక్, కోలా శ్రీనివాస్, డివిజన్ అధ్యక్షులు మేకల ముత్యంరెడ్డి, శ్రీరాం సత్యనారాయణ, దాసరి కర్ణ, టేకుల పల్లి రామచందర్, కట్టబుచ్చన్న, విఠల్ యాదవ్, చిలుక ఐలేని, మహేష్, ఇప్పల రాజు, మాచర్ల శంకర్, బొడ్డు శివ, నరేష్, పర్శి, నర్సింగ్ రాజు, కృష్ణ, విష్ణు, అర్జున్, శ్రావణ్, భరత్, మంగోలు, విశేష్, లడ్డు, శివ, హరి ప్రసాద్, శ్రీను, రవీందర్‌రెడ్డి పాల్గొన్నారు.

సిపిఐ కార్యాలయంలో ఘనంగా శివాజీ జయంతి వేడుకలు

సైఫాబాద్.. ఛత్రపతి శివాజీ జయంతిని పురస్కరించుకుని హిమాయత్‌నగర్‌లోని సిపిఐ హైదరాబాద్ జిల్లా కార్యదర్శి కార్యాలయం ఎదుట ఆయన కౌటౌట్‌కు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గసభ్యుడు ఇటి నర్సింహ పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేల బ్రహ్మణీయ అధిపత్య శక్తులు శూద్రులకు రాజ్యాలను పాలించే అధికారం లేదని ఒక వర్ణ వ్యవస్థనున ప్రజలపై బలవంతంగా రుద్దారని ఆరోపించారు. దీనిని శివాజీ వ్యతిరేకిస్తూ స్వతంత్రంగా రాజ్యాన్ని ఏర్పాటు చేసి శూద్రులు కూడా పాలనకు అర్హులేనని రుజువు చేశారని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు ఎస్.చాయాదేవి, స్టాలిన్, ఎం.నర్సింహా, చంద్రమోహన్‌గౌడ్, కమతం యాదగిరి, మన్నన్, పడాల నళిని, శ్రీకాంత్ పాల్గొన్నారు.

సేవాలాల్ మహారాజ్ జయంతిని తెలంగాణ వ్యాప్తంగా నిర్వహించాలి

బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో సంత్ సద్గురు సేవాలాల్ మహారాజ్ జయంతి సభలో పాల్గొన్న నాయకులు

చిక్కడపల్లి, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రంలోని వివిధ తండాలలో మద్యపానాన్ని నిషేధించి, బెల్టు షాపులను వెంటనే ఎత్తివేయాలని నంగారాభేరి, లంబాడి హక్కుల పోరాట సమితి, గిరిజన విద్యార్థి సంఘం తెలంగాణ రాష్ట్ర సమితి డిమాండ్ చేసింది. ఆదివారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో సమితి జాతీయ అధ్యక్షుడు పుట్టంగండి శ్రీనివాస్ చౌహాన్, రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ ధరావత్ గణేష్ నాయక్, గిరిజన విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వెంకట్ బంజార అధ్వర్యంలో సంత్ సద్గురు సేవాలాల్ మహారాజ్ 284వ జయంతి ఉత్సవాల సభ సభ సందర్భంగా 'ఛలో సుందరయ్య విజ్ఞానకేంద్రం' కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన సభకు ముఖ్యఅతిథిగా పూర్వ ఎమ్మెల్సీ రాములు నాయక్ లంబాడి హక్కుల పోరాట సంఘం రాష్ట్ర నాయకులు వెంకట్‌నాయక్, శంకర్ నాయక్, తేజో నాయక్, రామ్‌దాస్ నాయక్, రవీందర్ నాయక్, లక్ష్మణ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సమావేశంలో పలు డిమాండ్‌లను ఆమోదించారు. సేవాలాల్ మహారాజ్ విశిష్టతను, ప్రాధాన్యత గుర్తించి రాష్ట్ర ప్రభుత్వం యాదగిరిగుట్టలోని సేవాలాల్ మహారాజ్ మందిరం, బంజారా భవన్ నిర్మాణం కోసం 5ఎకరాల ప్రభుత్వ భూమిని కేటాయించి రూ.100 కోట్ల బడ్జెట్‌ను కేటాయించాలని, ఫిబ్రవరి 15న సేవాలాల్ మహారాజ్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రభుత్వం సెలవు దినంగా ప్రకటించాలని డిమాండ్ చేసింది. అదే విధంగా సేవాలాల్‌వమారాజ్ జయంతి కార్యక్రమాలను తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు. నూతనంగా నిర్మించిన తెలంగాణ సచివాలయంలో సేవాలాల్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని, రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలలో గిరిజనులపై పీడీ యాక్ట్ కింద పెట్టిన కేసులను వెంటనే ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. డాక్టర్ ధరావత్ గణేష్ నాయక్ మాట్లాడుతూ బాల్యం నుంచి దేశం మొత్తం తిరిగి లంబాడి జాతిని చైతన్యం చేసిన మహనీయుడు సంత్‌సేవాలాల్ మహారాజ్ అని అన్నారు. సంప్రదాయాలను, సంస్కృతి ఆచారాలను, కట్టుబాట్లను బలోపేతం చేసి పెద్దపీట వేశారని అన్నారు. గిరిజనులకు రాష్ట్రంలో అన్యాయం జరుగుతుంటే, నిర్లక్ష్యానికి గురవుతుంటే బిఆర్ఎస్ పార్టీలో ఉన్న తమ సామాజికవర్గానికి చెందిన ఎంపీలు, ఎమ్మెల్యేలు కేవలం ఉత్సవ విగ్రహాలుగా ఉన్నారే తప్ప స్పందించకపోవడం సిగ్గుచేటన్నారు. ఈ సభలో నంగారాభేరి లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నేనావత్ బాలూనాయక్, ఎల్‌హెచ్‌పిఎస్ మహిళా విభాగం అధ్యక్షురాలు సుశీల, రాష్ట్ర ఇంచార్జ్ అనూ భాయ్, మీర్‌పేట కార్పొరేటర్ నీలా రవినాయక్ తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు పెద్దఎత్తున ర్యాలీగా బ్యాండ్‌వాయిద్యాలతో ఊరేగింపు సుందరయ్య విజ్ఞానకేంద్రం వరకు సాగింది.

నేటి వాస్తవాలకు తగ్గట్టుగా 'నాటి భారతమే నేటి భారతము' వ్యాస సంపుటి

తెలంగాణ ప్రభుత్వ సలహాదారు డా. కె.వి.రమణాచారి

వ్యాససంపుటిని ఆవిష్కరిస్తున్న డా. కె.వి.రమణాచారి, వెంకటరెడ్డి, సుబ్బారావు, వెంకటదాసు, రచయిత రాధాకృష్ణ

నాంపల్లి, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త : రచయిత రాధాకృష్ణ నిరాడంబరుడు, నిగర్వి, నిర్మొహమాటి అని, నాటి భారతమే నేటి భారతము అని చెప్పడంలో గొప్పవిషయం రామాయణ మహాభారత పటాలని వేయడం అద్భుతమని, చరిత్రకారులంతా చూడాల్సిన ఆలోచించాల్సిన అవసరం ఎంతైనా ఉందని, ఇందులోని వ్యాసాలు కూడా పేరుకు వాస్తవాలకు తగ్గట్టున్నాయన్న తెలంగాణ ప్రభుత్వ సలహాదారు డా. కె.వి.రమణాచారి, ఈ పుస్తకం పెద్దవాళ్లకే కాదు చిన్నవాళ్లూ తప్పక పనికొస్తుందని, గొప్ప సంస్కారాన్ని అందిస్తుందని అన్నారు. నాటి భారతమే నేటి భారతము కాదు రాధాకృష్ణ మాటలు, అక్షరాలే నేటి అక్షరాలుగా వల్లింపబడి ఇప్పటి వ్యవస్థలో నేటి యువత వాటిని ఫాలో అవ్వాలని డా. కె.వి.రమణాచారి కోరుకున్నారు. సాహితీ కౌముది సంస్థ ఆధ్వర్యంలో గుదిబండి వెంకటరెడ్డి సభాధ్యక్షతన, పెద్దూరి వెంకటదాసు సభానిర్వహణలో ఆదివారం ఉదయం రెడ్‌హిల్స్‌లోని డా. కె.వి.రమణాచారి క్యాంపు కార్యాలయంలో ప్రముఖ ఇంజనీర్ ఉప్పల రాధాకృష్ణ రచించిన నాటి భారతమే నేటి భారతము వ్యాస సంపుటి ఆవిష్కరణ, అంకితోత్సవానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన డా. కె.వి.రమణాచారి విశిష్ట అతిథులు పొత్తూరి సుబ్బారావు, టి.సుభాష్‌రెడ్డి, బి.శ్యామ్‌ప్రసాద్, డా. చిఙ్జావూరి శివరామకృష్ణశర్మ, జనార్ధన్, చెన్నారెడ్డి, డా. ప్రభాకర్, రచయిత ఉప్పల రాధాకృష్ణ దంపతులు తదితరులతో కలిసి 'నాటి భారతమే నేటి భారతము వ్యాససంపుటిని ఆవిష్కరించి పలు వ్యాసాలను ఉటంకిస్తూ ప్రసంగించి సమీక్షించినాంతరం డా. చిర్రవూరు శివరామకృష్ణశర్మ దంపతులను ఘనంగా సత్కరించి తొలిప్రతిని అందజేశారు. అనంతరం అతిథులు ప్రసంగించారు.

కాంగ్రెస్ ప్రభుత్వహయాంలోని అభివృద్ధే ప్రజల్ని ఇప్పటికీ నడిపిస్తుంది

కొలను హనుమంతరెడ్డి

కుత్బుల్లాపూర్ డివిజన్ రామకృష్ణానగర్ చౌరస్తానుండి హాథ్‌సేహాథ్ జోడో పాదయాత్రలో టిపిసిసి ప్రతినిధి కొలను హనుమంతరెడ్డి ఆధ్వర్యంలో భారీ పాదయాత్ర నిర్వహిస్తున్న దృశ్యం

కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త : రాబోయే ఎన్నికల్లో తెలంగాణ పిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వ ఏర్పాటుకు సిద్ధంకావడం ద్వారా అభివృద్ధికి దోహదపడాలని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ ప్రతినిధి కొలను హనుమంతరెడ్డిపిలుపునిచ్చారు. ఆదివారం కుత్బుల్లాపూర్ డివిజన్ పరిధిలోని హాథ్‌సే హాథ్‌జోడో 14వరోజు పాదయాత్ర కుత్బుల్లాపూర్ డివిజన్ రామకృష్ణనగర్ చౌరస్తా, ఎన్‌టిఆర్‌నగర్, సురేందర్‌నగర్, బాలిరెడ్డినగర్, సూర్యానగర్, గణేష్‌నగర్, వరకు భారీ కార్యకర్తల సమూహంతో నిర్వహించారు. ఈసందర్భంగా కొలను హనుమంతరెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వహయాంలో ప్రజలకు చేసిన అభివృద్ధిపనులను ప్రజలకు వివరించారు. బిజెపి, బిఆర్ఎస్ ప్రభుత్వాల ధంధనీతివల్ల ప్రజలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని ఆయన ఆందోళన వ్యక్తంచేశారు. ప్రజలకు మోసపూరిత హామీలతో బిజెపి, బిఆర్ఎస్‌పార్టీలు ప్రజలకు తీరని నష్టం, అన్యాయం చేశాయన్నారు. కాంగ్రెస్ హయాం లో జరిగిన అభివృద్ధిని ఆయన ప్రజలకు వివరించారు.రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించడంద్వారా అభివృద్ధికి దోహదపడాలని సూచించారు. కార్యక్రమంలో అఖిలభారత దళితసేన అధ్యక్షులు అవిజె జేమ్స్ మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వఏర్పాటుకు ప్రజలు సిద్ధంకావాలని విజ్ఞప్తిచేశారు.పాదయాత్రలో జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు దమ్మాని శ్రావణ్‌కుమార్, నాయకులు సిద్దనోళ్ల సంజీవరెడ్డి, ఆనంద్‌రావు, ఏ బ్లాక్ కార్యదర్శి సుదమల్ల బాలయ్య, వార్డు సభ్యులు మహ్మద్ జాకీర్, జెస్సిపాల్, హఫీజ్, ఆగమయ్య, సిద్దయ్య, ఈశ్వర్, బాల్‌రాజ్, సంగమ్మ, వనజ, సాయి తదితరులు పాల్గొన్నారు.

హిందూ ధర్మ పరిరక్షణకు శివాజీ చేసిన పోరాటాలు అమోఘం

ఖానాపూర్ గ్రామంలో శివాజి జయంతి ఉత్సవాలను జరుపుకుంటున్న యువకులు, పుర ప్రముఖులు

నార్సింగి, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త : హిందూ ధర్మ పరిరక్షణకు ఛత్రపతి శివాజీ చేసిన పోరాటాలు అమెఘమని రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్(ఆర్ఎస్ఎస్) మహిళా విభాగం ప్రతినిధి మౌనిక పేర్కొన్నారు. నార్సింగి మున్సిపల్ పరిధిలోని ఖానాపూర్ గ్రామంలో ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. యువత ఖానాపూర్ నుంచి వట్టినాగులపల్లి వరకు భారీ బైక్‌ర్యాలీ నిర్వహించారు. అనంతరం మౌనిక మాట్లాడుతూ వీర శివాజీ పోరాటాల ఫలితంగానే నేడు మనదేశంలో హిందువులు మిగిలి ఉన్నారని తెలిపారు. పరాయి రాజులు మన ధర్మం, దేశాన్ని నాశనం చేస్తున్న తీరును జిజియాభాయి తన కుమారుడైన శివాజికి తెలుపడం వల్లనే పెద్దయ్యాక హిందూ ధర్మ రక్షణకు ప్రాణాలు సైతం లెక్క చేయకుండా పోరాడారని వివరించారు. పసి తనం నుంచి తల్లిమాటలు విన్న ఛత్రపతి ధైర్య,సాహసాలకు మారుపేరుగా నిలిచారని పేర్కొన్నారు. హిందువుల పట్ల శత్రు రాజులు చేస్తున్న మారణ,దారుణ ఖాండను చూసి శివాజి తల్లి జిజియాభాయి చలించిపోయిందన్నారు. తన బిడ్డ శివాజికి పాలుతాగే వయసు నుంచే శత్రువుల అరాచకాలు, వాటిని అణిచివేసే వ్యూహాలను నూరిపోసిందని వివరించారు. నూనూగు మీసాల వయసులోనే శివాజి శత్రు రాజులకు సింహ స్వప్నంలా మారి వరుస విజయాలు సాధించడం ఆరంభించాడని తెలిపారు. శత్రువుల ఎత్తులకు పై ఎత్తులు వేస్తూ, శత్రువులు మన దేశం వైపు కన్నెత్తి చూడడానికే భయపడిపోయేలా శివాజీ పరాక్రమాన్ని ప్రదర్శించారన్నారు. పిల్లలను పసి తనం నుంచి ధైర్యవంతులుగా తీర్చిదిద్దాలని, వారికి అనవసరపు భయాలను నూరిపోయకూడదని సూచించారు. శివాజీని నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పుర ప్రముఖులు, యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

కారు ఢీకొని వ్యక్తి మృతి

పేట్‌బషీరాబాద్,ఫిబ్రవరి19 ప్రభాతవార్త: రోడ్డు దాటుతున్న వ్యక్తిని అతివేగంగా దూసుకొచ్చిన కారు ఢీకొట్టడంతో అక్కడికక్కడే దుర్మరణం చెందిన సంఘటన పేట్‌బషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో శనివారం అర్ధరాత్రి చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే.. అస్సాం రాష్ట్రానికి చెందిన దులాల్ సాయికియా గత సంవత్సరం నగరానికి వలస వచ్చి సెక్యురిటీ ఎజెన్సీలో పని చేసుకుంటూ గుండ్ల పోచంపల్లిలో నివాసముంటున్నాడు. శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని తన స్నేహితుడైన పరన్‌బోరన్ తమ ఇంటికి రావాల్సిందిగా సాయికియాను ఆహ్వానించాడు. ఈ క్రమంలో పరన్‌బోరన్ శివరాత్రి పూజలు పూర్తైనా తన స్నేహితుడు సాయి ఇంటికి రాకపోవడంతో రాత్రి 9గంటల సమయంలో అందరు నిద్రకు ఉపక్రమించారు. అదే రోజు రాత్రి కొద్ది సేపటి తరువాత సాయిని కండ్లకోయ ఇండియన్ ఆయిల్ పెట్రోల్ పంపు వద్ద మేడ్చల్ వైపు నుంచి సుచిత్రకు వెళ్తున్న టీఎస్09ఈఏ9747 నెంబర్‌తో ఉన్న తెలుపు రంగు కారు ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతిచెందాడని సెక్యూరిటీ ఎజెన్సీలో పని చేస్తున్న శ్రీనివాస్ సాయి స్నేహితుడైన పరన్‌బోరన్‌కు ఫోన్‌లో తెలిపాడు. ఈ మేరకు పరన్‌బోరన్ ఆదివారం పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

రాజలింగయ్య కబడ్డీ స్టేడియంలో కుస్తీ పోటీలు

కుస్తీ పోటీలను ప్రారంభించిన దేవర శ్రీనివాస్

మెహిదీపట్నం, ఫిబ్రవరి 19, ప్రభాత వార్త : చత్రపతి శివాజీ జయంతిని పురస్కరించుకొని ఆదివారం గుడిమల్కాపూర్ రాజలింగయ్య కబడ్డీ స్టేడియంలో దేవర కరుణాకర్ మెమోరియల్ సౌజన్యంతో హిందూ వాహిని ఆధ్వర్యంలో కుస్తీ పోటీలు ప్రారంభమైనాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిజెపి రాష్ట్ర నాయకులు దేవర శ్రీనివాస్ హాజరై దివంగత నేత దేవర కరుణాకర్ కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరించి చత్రపతి శివాజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుస్తీ పోటీలను ప్రారంభించి మాట్లాడారు. క్రీడలు మానసిక ఉల్లాసానికి, శారీరక దృఢత్వాని ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ యేడుకూడా హిందూవాహిని ఆధ్వర్యంలో కుస్తీ పోటీలు నిర్వహించడం సంతోషకరమన్నారు. కుస్తీ పోటీల్లో గెలుపొందిన వారికి చత్రపతి శివాజీ కేసరి టైటిల్‌ను అందజేయడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో హిందూవాహిని గోల్కొండ బాగ్ అధ్యక్షులు గోవర్ధన్ బిజెపి నాయకులు సుధాకర్ యాదవ్, సందేశ్ యాదవ్, అశ్విన్ మోదీ, వినోద్, ప్రభు పూజారి, వెంకటేష్ సాగర్ మల్లయోదులు పాల్గొన్నారు.

యూనియన్ అధ్యక్షుడిని న్మానించిన కంపెనీ కార్మికులు

కంపెనీ యాజమాన్యం, కార్మికులతో యూనియన్ అధ్యక్షుడు కె.ఎం ప్రతాప్

పేట్‌బషీరాబాద్, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త: ఆల్‌మెలో ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీలో పని చేస్తున్న కార్మికులకు 2022 నుంచి 2024వరకు నూతన వేతన ఒప్పందానికి యాజమాన్యంతో సంప్రదింపులు జరిపి అమలు చేయడంలో ముఖ్య భూమికను పోషించిన యూనియన్ అధ్యక్షుడు కె.ఎం ప్రతాప్‌ను ఆదివారం కార్మికులు ఘనంగా సత్కరించారు. ఈ వేతన ఒప్పందంలో ప్రతి కార్మికుడికి రూ.35వేల నుంచి 40వేల జీతం, కార్మికుల పిల్లలు చదువులో 85శాతం కంటే ఎక్కువ మార్కులు సాధించినవారికి స్కాలర్‌షిప్,కార్మికుల పదవీ విరమణ సమయంలో అదనంగా లక్ష రూపాయలు బోనస్‌గా ఇచ్చే విధంగా ఒప్పందం చేసుకున్నారు.ఈ సందర్భంగా కార్మికులుకె.ఎం ప్రతాప్‌కు, యాజమాన్యానికి